ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 24 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 47
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే బాధ్యత నాయకులదే

**హైదరాబాద్:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. "రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలి"అని సూచించారు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## 2047కి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ..

# ఇదీ మా విజన్

- తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ
- రూపకల్పన, ప్రణాళికల తయారీకి జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో త్వరలో అడ్వైజరీ కమిటీ
- నాలెడ్జ్ పార్ట్‌నర్లుగా నీతి అయోగ్, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్
- విజన్ రూపకల్పనలో అన్ని ప్రభుత్వ శాఖలకు భాగస్వామ్యం
- మంత్రివర్గ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌కు ఓకే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సుదీర్ఘ భేటీ

సూర్య హైదరాబాద్

'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ' డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని నిర్ణయించింది. ఈ మేరకు విజన్ రూపకల్పన, ప్రణాళికల తయారీకి వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణులతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు ఈ విజన్ డాక్యుమెంట్‌లో ఉండనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.40 గంటల నుంచి రాత్రి 9.20 గంటల వరకు సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని శాఖలు, అన్ని విభాగాలు భాగస్వామ్యం పంచుకునేలా చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆశిస్తున్న వృద్ధి లక్ష్యంగా ఎంచుకునే కార్యక్రమాలు, చేపట్టాల్సిన కార్యాచరణను విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరుస్తారు. విజన్ డాక్యుమెంట్ తయారీకి నీతి అయోగ్‌తో పాటు, ఇండియన్ స్కూల్ అఫ్ - మిగతా2లో




## అధిక ఉష్ణం.. అపార నష్టం!

- 2024లో భూతాపంతో భారీ విపత్తులు
- దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో మరణాలు
- ఆసియాలో వాతావరణంపై డబ్ల్యూఎంవో నివేదిక



## అధిక బరువును మోస్తున్న భారత్

- ప్రతీ 5 కుటుంబాల్లో ఒకటి ఒబెసిటీ బాధిత కుటుంబమే
- దేశంలో 10% కుటుంబాల్లోని సభ్యులందర్నీ పీడిస్తున్న అధిక బరువు సమస్య
- గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లో ఒబెసిటీ ఎక్కువ
- ఒబెసిటీ హాట్‌స్పాట్లుగా ఏపీ, తమిళనాడు, కేరళ, కర్ణాటక



## ప్రతిపక్షాన్ని చులకన చేస్తే ప్రజలు సహించరు

- అఖిలపక్ష భేటీకి దేశవ్యాప్తంగా ఉన్న నాయకులంతా రాగా, ప్రధాని మోదీ ఎందుకు హాజరుకాలేదు
- దేశం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది
- 'కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టన బెట్టుకున్నారు
- ప్రధాని మోదీకి కాంగ్రెస్ చీఫ్ ఖర్గే హితవు

## రుణమాఫీ పూర్తిగా అమలుచేయలేదు

- తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 15 వేల మంది రైతులకు మాఫీ కాలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణలు




సూర్య హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రకటించిన రూ.2 లక్షల చొప్పున పంట రుణమాఫీ హామీ ఇప్పటికీ పూర్తిగా అమలవలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఉదాహరణకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సుమారు 15 వేల మంది అర్హులైన రైతుల రుణాలు మాఫీ కాకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని చాటుతోందని అన్నారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎంపీ లక్ష్మణ్‌తో కలిసి - మిగతా2లో



## ఉప ఎన్నికల్లో ఆప్ హవా

- పంజాబ్, గుజరాత్‌లో ఒక్కో చోట గెలుపు
- గుజరాత్‌లో 'కడీ'ని నిలబెట్టుకున్న బీజేపీ
- కేరళలో కాంగ్రెస్, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కో సీటు



## 9 రోజుల్లోపే రైతు భరోసా

- ఇప్పటివరకు 67 లక్షల మందికి రూ.8,284 కోట్ల విడుదల
- మిగిలినవారికి నేడు జమ
- హైదరాబాద్‌లో నేడు విజయోత్సవ సభ
- రాష్ట్రవ్యాప్తంగా రైతు పండగ

# ప్రభుత్వం కన్నా పార్టీనే ప్రధానం

- గుజరాత్ మోడల్‌ను తీసుకుని తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలి
- పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలం
- సంస్థాగత నిర్మాణం చాలా కీలకం... 30వ తేదీలోపు కమిటీల ఏర్పాటు పూర్తి కావాలి
- జిల్లా పరిశీలకులతో భేటీలో మీనాక్షి, మహేశ్‌గౌడ్ దిశానిర్దేశం



సూర్య హైదరాబాద్

రాష్ట్రాల్లో పార్టీ అధికారంలో ఉండటం కంటే పార్టీ బలంగా ఉండటమే ప్రధానమని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఉద్ఘాటించారు. పార్టీ బలంగా ఉన్నప్పుడే ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని, సంస్థాగత నిర్మాణం చాలా కీలకమన్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ మోడల్‌ను ఆదర్శంగా తీసుకుని తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం గాంధీ భవన్‌లో క్షేత్రస్థాయి కమిటీల ఏర్పాటు కోసం జిల్లాల వారీగా నియమించిన పరిశీలకులతో వారు విడివిడిగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ కూడా పాల్గొన్నారు. కొన్ని కమిటీలు పెండింగ్‌లో ఉండటంతో వాటిని కూడా ఈనెల 30లోపు పూర్తి చేయాలని మీనాక్షి, మహేశ్‌గౌడ్ సూచించారు. ఈ కమిటీలు పూర్తయిన తర్వాత డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రారంభమవుతుందని, ఈ నియామకాల కోసం గుజరాత్, మధ్యప్రదేశ్ నుంచి ఏఐసీసీ పరిశీలుకులు వస్తారని చెప్పినట్లు తెలిసింది. పలువురు పరిశీలకులు మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ - మిగతా2లో

## స్థానిక ఎన్నికలెప్పుడు నిర్వహిస్తారు?



### రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

సూర్య హైదరాబాద్

స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పు డు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తా మని చెప్పి, ఎందుకు చర్య లు చేపట్టలేదని అడిగింది. దీనిపై స్పష్టత ఇచ్చేందుకు 25 రోజులు సమయం కావాలని సర్కార్ బదులిచ్చింది. అక్కడి నుంచి తమకు దాదాపు రెండు నెలల సమయం పడుతుందని ఎస్ఈసీ పేర్కొంది. అనంతరం పిటిషనపై తీర్పును న్యాయస్థానం రిజర్వు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మల్లెపల్లి సర్పంచ్ పార్వతి, - మిగతా2లో

# ప్రభుత్వం కన్నా పార్టీనే ప్రధానం

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులను వివరించారు. కొన్నిచోట్ల కార్యకర్తల అసంతృప్తిని వారి దృష్టికి తెచ్చారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారితో కొన్ని నియోజకవర్గాల్లో సమస్యలున్నాయని, కొన్నిచోట్ల ఆధిపత్య పోరు, సమన్వయ లోపం ఉన్న అంశాన్ని వివరించారు.

**అన్యాయం చేయం**

గ్రామస్థాయి నుంచి కార్యకర్తలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత పీసీసీ నియమించిన పరిశీలకులదేనని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ చెప్పారు. పార్టీ, ప్రభుత్వ పదవుల్లో 80 శాతం పాత కాంగ్రెస్ వారికే ఇచ్చామని, 30 ఏళ్లుగా పార్టీలో ఉన్న వారికి కూడా ప్రాధాన్యతనిచ్చామన్నారు. 2017 కంటే ముందు పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలనే ప్రాతిపదికను కూడా పరిగణనలోకి తీసుకున్నామని, కొన్ని సమీకరణలు, పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఇచ్చామని చెప్పారు. పార్టీ మరింత బలోపేతం కావాలంటే కొంత రాజీపడక తప్పదని వివరించారు. పార్టీని నమ్ముకుని ఉన్న వారికి అన్యాయం చేసే ప్రసక్తే లేదని, అటు ప్రభుత్వ, ఇటు పార్టీ పదవుల్లో వారికి తప్పకుండా అవకాశమిస్తామన్నారు.



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడంతోపాటు వాటి పరిష్కారం కోసం రోజూ గాంధీభవన్‌లో పార్టీ, ప్రభుత్వ ప్రతినిధులు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. మంత్రి, కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శుల్లో ఎవరో ఒకరు కచ్చితంగా గాంధీభవన్‌లో అందుబాటులో ఉండాలన్నారు. పదేళ్లు ఎక్కడో కూర్చుని ఇప్పుడు గ్రామాలకు వెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా పోటీ చేస్తామంటే కుదరదని, ప్రజాదరణ ఉన్నవారికే స్థానిక ఎన్నికల టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుందని మీనాక్షి, మహేశ్ గౌడ్ స్పష్టం చేసినట్లు సమాచారం. అంతకుముందు టీపీసీసీ డీలిమిటేషన్ కమిటీ సమావేశం సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, పవన్ మల్లాది తదితరులు పాల్గొన్నారు.

**నేడు గాంధీభవన్‌కు సీఎం రేవంత్**

గాంధీభవన్‌లో మంగళవారం కూడా కీలక సమావేశాలు జరగనున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరగనుంది. తర్వాత పార్టీ సలహా కమిటీ భేటీ కానుంది. అనంతరం టీపీసీసీ నూతన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశం నిర్వహించి వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ సమావేశాలకు మీనాక్షి నటరాజన్‌తోపాటు సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు, డీసీసీ అధ్యక్షులు హాజరవుతారని గాంధీభవన్ వర్గాలు చెప్పాయి.

# రుణమాఫీ పూర్తిగా అమలుచేయలేదు

-మొదటిపేజీ తరువాయి




మీడియాతో మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు రుణాల పంపిణీపై ఈ సమావేశంలో చర్చించాం. రాష్ట్రంలో ఇంకా లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రుణమాఫీని వేగవంతం చేయాలని బ్యాంకర్లకు సూచించా. 2013-14లో రాష్ట్రంలో వ్యవసాయ రుణాల పంపిణీ మొత్తం రూ.27,676 కోట్లు కాగా 2024-25లో రూ.1,37,346 కోట్లకు పెరిగింది. గత 11 ఏళ్లలో రుణాల పంపిణీని ఐదు రెట్లు పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో బ్యాంకింగ్ సేవల విస్తరణ వేగంగా జరిగింది. కొత్తగా 600 బ్యాంకు శాఖలు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 80,931 మంది బ్యాంక్ కరస్పాండెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్నారు.

**అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

విద్య, గృహరుణాల మంజూరులో జాప్యాలు... కిసాన్ క్రెడిట్‌కార్డులు, స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వకపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలి? అనే అంశాలపై స్పష్టమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించా. విశ్వకర్మ యోజన, ముద్రా యోజన, వీధి వ్యాపారులకు రుణాలిచ్చే పథకాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లాలని సూచించా. ఈ రుణాల పంపిణీతీరును సమీక్షించాం. ప్రతి బ్యాంకు శాఖలో.. గతంలో రుణం తీసుకోని కనీసం ఒక ఎస్సీ లేదా ఎస్టీ వ్యక్తికి, ఓ మహిళకు కొత్తగా రుణం ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

**శ్యామాప్రసాద్‌కు నివాళి**

జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని.. ఈ క్రమంలో ఆర్టికల్ 370ని రద్దు చేయాలని మొదట ఉద్యమం ప్రారంభించింది జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శ్యామాప్రసాద్ లక్ష్యాన్ని ప్రధాని మోదీ నెరవేర్చారని తెలిపారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యాలయంలో సోమవారం 'బలిదాన్ దివస్' నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... దేశమంతా త్రివర్ణ పతాకం ఉండగా కశ్మీర్‌లో మాత్రం మరో జెండా ఉండడాన్ని శ్యామాప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించి, ఆర్టికల్ 370 రద్దు ఉద్యమాన్ని ప్రారంభించారని, నెహ్రూ మంత్రివర్గం నుంచి రాజీనామా చేసి భారతీయ జనసంఘ్‌ను స్థాపించారని వివరించారు. బలిదాన్ దివస్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భాజపా కార్యకర్తలు లక్షల మొక్కలు నాటారని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా నేతలు పాల్గొన్నారు.

## 9 రోజుల్లోపే రైతు భరోసా

హైదరాబాద్

వానాకాలం సీజన్‌లో పంటలకు పెట్టుబడి సాయం పంపిణీ 9 రోజుల్లోపే పూర్తి కానుంది. రైతు భరోసా పథకం కింద 15 ఎకరాల వరకు ప్రభుత్వం సోమవారం రూ.513.13 కోట్ల నిధులు విడుదల చేసింది. దీంతో ఏడు రోజుల్లో 67.01 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.8,284.66 కోట్లు జమ అయ్యాయి.సాగులో ఉన్న మిగతా భూములకూ మంగళవారం నిధులు జమ చేయనుంది. ఈ నెల 16న ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసా సాయం విడుదలను ప్రారంభించారు. మొదటి రోజు రెండెకరాల వరకు, రెండో రోజు మూడెకరాల వరకు, మూడో రోజు నాలుగెకరాల వరకు, నాలుగో రోజు ఐదెకరాల వరకు, ఐదో రోజు 6-7 ఎకరాల వరకు, ఆరో రోజు(శనివారం) 8-9 ఎకరాల వరకు, సోమవారం ఏడో రోజు 10-15 ఎకరాల వరకు నిధులను విడుదల చేశారు. తొలి రోజు రూ.2,349.83 కోట్లు ఇవ్వగా.. రెండో రోజు రూ.3,901.73 కోట్లకు, మూడో రోజు రూ.5,215.26 కోట్లకు, నాలుగో రోజు రూ.6,404.70 కోట్లకు, ఐదో రోజు రూ.7,310.59 కోట్లకు, ఆరో రోజు రూ.7,770.83 కోట్లకు, ఏడో రోజు రూ.8,284.66 కోట్లకు చేరుకున్నాయి.

**విజయోత్సవ సభ.. రైతు పండగ**

రైతుభరోసా నిధుల విడుదల పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రైతు విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. సాయంత్రం ఆరు గంటలకు రైతులను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. ఉప ముఖ్యమంత్రి భట్టి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఇతర మంత్రులు, కొందరు రైతు భరోసా లబ్ధిదారులు పాల్గొననున్నారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో రైతు పండగ నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించింది.

## స్థానిక ఎన్నికలెప్పుడు నిర్వహిస్తారు?

-మొదటిపేజీ తరువాయి

కుర్మపల్లి సర్పంచ్ శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వెడ సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల సర్పంచ్ వేణు గోపాల్, నిజాయితీగూడెం సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ టి మాధవీదేవి సోమవారం విచారణ చేపట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్లను ఖరారు చేసి, వార్డు సభ్యులు, సర్పంచ్‌ల సీట్లను కులాల వర్గాల వారీగా ప్రకటించడానికి ప్రభుత్వానికి దాదాపు నెల రోజులు అవసరమని అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) ఇమ్రాన్‌ఖాన్ తెలియజేశారు. ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిన వెంటనే ప్రక్రియ ప్రారంభిస్తామని, అప్పటి నుంచి రెండు నెలల సమయం పడుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తరపున సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ చెప్పారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్, జి.భాస్కర్‌రెడ్డి, సీహెచ్.నరేశ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని గత అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు హామీ ఇచ్చి.. నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మౌన ప్రేక్షకుడిలా వ్యవహరిస్తోందని, ఎన్నికల ఆలస్యంపై రాష్ట్రాన్ని ప్రశ్నించడం లేదన్నారు. కిషన్‌సింగ్ తోమర్ వర్సెస్ అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉండాల్సిందేన్నారు. పరిపాలన ప్రక్రియలు, విధానపరమైన అవసరాలతో కలిగే జాప్యాలను కారణాలుగా చూపుతూ ఎస్‌ఈసీ ఆ తీర్పును ఉల్లంఘించజాలదని చెప్పారు. సకాలంలో ఎన్నికలు జరిగేలా చూడటంలో ఎస్‌ఈసీ స్వతంత్రత, విధి అని నొక్కి చెప్పారు. విపత్తులు లాంటి అసాధారణ పరిస్థితుల్లో తప్ప ఎన్నికలు వాయిదా వేయడానికి వీలు లేదన్నారు. 2024, జనవరి 31తో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిందన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కాలపరిమితి ముగిసిన తర్వాత ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదని చెప్పారు. దాదాపు ఏడాదిన్నర అవుతున్నా ప్రభుత్వం, ఎస్‌ఈసీ ఎన్నికలు నిర్వహించడం లేదని నివేదించారు. తాజా మాజీ సర్పంచ్‌లను పక్కన పెట్టి గ్రామ పంచాయతీలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243ఈ, 243కేను, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం%-%2018 నిబంధనలను ఉల్లంఘించడమేనని వాదించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులను అందిస్తామని ప్రభుత్వం చెప్పడంతో తమ గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యకలాపాలకు కొందరు సర్పంచ్‌లు వ్యక్తిగతంగా నిధులు సమకూర్చారని, ఆ హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అన్ని పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. సర్కార్, ఎస్‌ఈసీ మరింత సమయం కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, పిటిషన్లలో తీర్పును రిజర్వు చేసింది.

# 2047కి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ.. ఇదీ మా 'విజన్'

-మొదటిపేజీ తరువాయి

బిజినెస్ వంటి సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి నాలెడ్జ్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. కేంద్రం ప్రకటించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పదో వంతు సంపదను అందించే రాష్ట్రంగా తెలంగాణ వృద్ధి సాధించాలనే భారీ లక్ష్యంతో ఈ విజన్‌కు రూపకల్పన చేయాలని అధికారులకు కేబినెట్ దిశా నిర్దేశం చేసింది.

**రైతుల సమక్షంలో సంబరాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వానాకాలం పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను విజయవంతంగా, రికార్డు వేగంతో అందించింది. సీఎం రేవంత్‌రెడ్డి రైతు నేస్తం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది. మిగిలిన రూ.400 కోట్లను మంగళవారం జమ చేయనుంది. కోటీ 49 లక్షల ఎకరాలకు ఈ సాయాన్ని పంపిణీ చేసింది. అతి తక్కువ వ్యవధిలో రాష్ట్రంలోని దాదాపు 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందించింది. ఈ ఘనత సాధించిన శుభ సందర్భాన్ని రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని కేబినెట్ నిర్ణయించింది.

**సచివాలయం ఎదురుగా రాజీవ్ విగ్రహం వద్ద..**

మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. సీఎం రేవంత్‌తో పాటు మంత్రివర్గం ఈ కార్యక్రమంలో పాల్గొననుంది. ఇక అన్ని జిల్లాల్లో రైతు వేదికలతో పాటు మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు, సంబరాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆదేశించింది.

**ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం**

రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ 9న ఈ విగ్రహాలను ఆవిష్కరించనున్నారు.

**ఆర్ఆర్ఆర్ దక్షిణ అలైన్‌మెంట్‌కు ఓకే**

హైదరాబాద్ చుట్టూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ప్రతిపాదనలకు కేబినెట్ తుది ఆమోదం తెలిపింది. అంతకుముందు ఆర్ అండ్ బీ విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను పరిశీలించింది. అనంతరం చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కి.మీ.ల పొడవు ఉండే ఈ అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపింది.

**జూలై మొదటి వారంలో సీఎల్పీ సమావేశం**

తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఏపీ తలపెట్టిన గోదావరి %-%బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చట్టపరంగా, న్యాయపరంగా అడ్డుకునేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని కేబినెట్ తీర్మానించింది. ఒక చుక్క గోదావరి జలాలను కూడా నష్టపోకుండా చిత్తశుద్ధితో పోరాడాలని నిర్ణయించింది. 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో 400 టీఎంసీల గోదావరి జలాలను తరలించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదించగా, దాని ఆధారంగానే బనకచర్ల ప్రాజెక్టును ఏపీ రూపొందించిందని మంత్రివర్గం పేర్కొంది. ఈ విషయాన్ని మరిచిపోయిన బీఆర్ఎస్ నేతలు తమ ప్రభుత్వంపై అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారంటూ ధ్వజమెత్తింది. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వివరించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను సిద్ధంచేసేందుకు జూలై మొదటి వారంలో సీఎల్పీ సమావేశం నిర్వహించనుంది. ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది.

**విభజన వివాదాలపై మళ్లీ చర్చలు**

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాల్లో ఇంకా అపరిష్కృతంగా ఉండిపోయిన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల కమిటీల ఆధ్వర్యంలో మళ్లీ సమావేశాలను పునరుద్ధరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు



ఏపీకి లేఖ రాయనుంది.

**'కాళేశ్వరం' సమాచారాన్ని కమిషన్‌కు ఇవ్వనున్న సర్కార్**

కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా తెలియజేయాలనుకున్నా, సమాచారం ఇవ్వాలనుకున్నా ఈ నెల 30 లోగా ఇవ్వాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ రాసిన లేఖపై మంత్రివర్గం చర్చించింది. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని గడువులోగా కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించింది. సీఎస్ ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యత అప్పగించింది. మంత్రివర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు మేరకే బరాజ్‌లను నిర్మించినట్టు కమిషన్ ఎదుట విచారణకు హాజరైన సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్, ఈటల రాజేందర్ వాంగ్మూలం ఇచ్చారు. నాటి మంత్రి హరీశ్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బరాజ్‌ల నిర్మాణంపై నిపుణుల కమిటీ సిఫారసులను ఆమోదించిన తర్వాతే మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని ఈటల, హరీశ్‌రావు కమిషన్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘంతో పాటు మంత్రివర్గ సమావేశాల్లో అలాంటి నిర్ణయాలు ఏమీ జరగలేదని రుజువు చేసేందుకు గాను వాటికి సంబంధించిన మినిట్స్ కాపీలను కమిషన్‌కు ప్రభుత్వం అందించనుంది.

**తెలంగాణ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం**

రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు క్రీడా ప్రమాణాలను పెంపొందించి 2036 ఒలంపిక్స్‌లో తెలంగాణ సత్తాను చాటాలనే ఉద్దేశంతో రూపొందించిన తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది.

**మంత్రివర్గ నిర్ణయాలపై త్రైమాసిక సమీక్ష**

పరిపాలన సంస్కరణల్లో భాగంగా ఇకపై ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ సమావేశాలు నిర్వహించనుంది. మంత్రివర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలులో పురోగతిని సమీక్షించడానికి త్రైమాసిక సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

**మున్సిపాలిటీలుగా ఇంద్రేశం, జిన్నారం**

సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారంను కొత్త మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీని అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీల్లో కమిషనర్లతో పాటు వివిధ విభాగాల్లో 316 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నోరి దత్తాత్రేయుడు**

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ క్యాన్సర్ చికిత్స నిపుణులు నోరి దత్తాత్రేయుడిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి అభివృద్ధితో పాటు, క్యాన్సర్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల విషయంలో ఆయన సేవలను వాడుకోనుంది. ఎంఎన్‌జే ఆస్పత్రి అప్‌గ్రేడేషన్, సిబ్బంది నియామకానికి ఆమోదం తెలిపింది.

**బాసర ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కాలేజీ**

ఈ విద్యా సంవత్సరంలో బాసర ట్రిపుల్ ఐటీ కింద మహబూబ్‌నగర్‌లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి ఏటా 180 మంది విద్యార్థులు చొప్పున 6 ఏళ్లలో 1080 మందికి అడ్మిషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతమైన హుస్నాబాద్‌లో శాతవాహన వర్సిటీ కింద ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసి 240 మందికి అడ్మిషన్లు కల్పించాలని నిర్ణయించింది. శాతావహన వర్సిటీలో ఈ ఏడాది నుంచి చెరో 60 సీట్లతో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులను ప్రారంభించాలని నిర్ణయించింది.

# అధిక ఉష్ణం.. అపార నష్టం!

హైదరాబాద్

భూతాపం ఏటికేడు ఆందోళనకర రీతిలో పెరుగుతోంది. ఫలితంగా సంభవిస్తున్న ప్రకృతి విపత్తులతో అపార ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతోంది. తీవ్ర వడగాలులు, అతి భారీవర్షాలు, పిడుగులు పడటం, కొండచరియలు విరిగి పడటం, వరదలు, హిమానీనదాలు కరగడం వంటి వైపరీత్యాలతో 2024లో దేశవ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లింది. ఈ మేరకు ఆసియా ఖండాన్ని భూతాపం అతలాకుతలం చేస్తోందని ఐక్యరాజ్య సమితికి చెందిన 'ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో)' హెచ్చరించింది. 2024లో ఆసియాలో వాతావరణంపై సోమవారం నివేదిక విడుదల చేసింది. ముఖ్యాంశాలివీ.. చరిత్రలోనే కనీవినీ ఎరుగనిరీతిలో భూతాపానికి గురైన సంవత్సరంగా 2024 నిలిచింది. హిమానీనదాలు కరుగుతుండటంతో సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. తీరప్రాంతాల్లోని ఆవాసాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. వరదల వల్ల మరణాలు ఏటికేడు పెరుగుతున్నాయి. 2024లో దేశంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులుపడి 1,300 మంది ప్రాణాలు కోల్పోయారు. జులై 10న ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఝార?ండ్‌లలో ఒకేరోజు 72 మంది మృత్యువాత పడ్డారు. తీవ్ర వడగాలుల ప్రభావానికి దేశవ్యాప్తంగా 450 మందికిపైగా మృతిచెందారు. కేరళలోని వయనాడ్‌లో గతేడాది జులై 30న 48 గంటల వ్యవధిలో ఏకంగా 500 మి.మీ. వర్షపాతం నమోదైంది. కొండ చరియలు విరిగిపడి ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోయాయి. 350 మంది చనిపోయారు. అపార ఆస్తినష్టం వాటిల్లింది. పలు రాష్ట్రాల్లో తుపాన్లు బీభత్సం సృష్టించాయి. నేపాల్, చైనాల్లోనూ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు అనేకం సంభవించాయి. 1961–1990 మధ్య సగటుతో పోలిస్తే 1991–2024 మధ్య 1.04 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగింది. 2024లో వీచిన తీవ్ర ఉష్ణ గాలులకు ఆసియాలో సముద్ర ఉపరితలాలు వేడెక్కి ప్రపంచ సగటు భూతాపం కన్నా ఇక్కడ వేడి రెండింతలు పెరిగింది.

ఆసియాలోని పసిఫిక్, హిందూ మహాసముద్రాల మట్టాలు పెరగడంతో తీర ప్రాంతాలు ముంపు ప్రమాదంలో పడుతున్నాయి.




చలికాలంలో హిమపాతం తగ్గి, వేసవిలో తీవ్రమైన ఎండల వల్ల హిమానీనదాలపై తీవ్ర ప్రభావం పడింది. ముఖ్యంగా మధ్య హిమాలయాలు, టియన్‌షాన్ ప్రాంతాల్లోని 23 హిమానీనదాల్లో భారీగా తగ్గుదల కనిపించింది. దీనివల్ల భారీ వరదలు సంభవించి కొండచరియలు విరిగిపడి భారీ ప్రాణనష్టం సంభవించింది. వ్యవసాయరంగంపై కూడా ప్రభావం పడింది. ఈ అనూహ్య వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆయా దేశాలు ముందస్తు హెచ్చరికలు జారీచేసి తగిన చర్యలు చేపట్టడం వల్ల జీవితాలను కాపాడవచ్చని నివేదిక పేర్కొంది.

# అధిక బరువును మోస్తున్న భారత్

న్యూఢిల్లీ

భారత్‌లో స్థూలకాలయం పెను సమస్యగా మారుతోంది. దేశవ్యాప్తంగా ప్రజలను అధిక బరువు, ఊబకాయం పట్టిపీడిస్తున్నాయని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ రీసెర్చ్(ఎన్‌సీఐసీపీఆర్) సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడైంది. ప్రతి ఐదు కుటుంబాల్లో ఒక కుటుంబంలోని వయోజనులంతా అధిక బరువుతో బాధపడుతున్నట్లు అధ్యయనంలో తేలింది. దాదాపు 20 శాతం కుటుంబాలకు అధిక బరువు సమస్యగా పరిణమించింది. 10 శాతం మంది స్థూలకాయంతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారని అధ్యయనం నివేదించింది. మణిపూర్, కేరళ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం వంటి రాష్ట్రాల్లోని 30శాతం కంటే ఎక్కువ కుటుంబాల్లో దాదాపు పెద్దలందరూ అధిక బరువుతో ఉన్నారు. తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రతి ఐదింట రెండు కుటుంబాల్లో పెద్దలు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఇటీవల తమిళనాడు హెల్త్ జర్నల్‌లో సంబంధిత అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలు, పట్టణ ప్రాంతాల్లో అధిక బరువు, ఊబకాయం



సమస్యల వివరాలను అధ్యయనం వెల్లడించింది. సంపన్న ప్రాంతాలలో ముఖ్యంగా షెడ్యూల్డ్ తెగ వర్గాలలో 12.2 శాతం వరకు ఊబకాయంతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని అధ్యయనం పేర్కొంది. పట్టణ కుటుంబాల్లో దాదాపు 15 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య 8 శాతంగా నమోదైంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక సహా దక్షిణ రాష్ట్రాలు స్థూలకాయానికి సంబంధించి హాట్‌స్పాట్‌లుగా అవతరించాయి. పట్టణ ప్రాంతాల్లో 30 శాతం కంటే ఎక్కువ పెద్దలు అధిక బరువు కలిగి ఉన్నారని అధ్యయనంలో గుర్తించారు. తమిళనాడులో 24.4 శాతం, పంజాబ్‌లో 23.5 శాతం కుటుంబాల్లోని పెద్దలు అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారు. దేశంలో అత్యధికంగా పుదుచ్చేరిలోని 25.2 శాతం కుటుంబాల్లో పెద్దలందరిలో ఊబకాయం పెద్ద విపత్తుగా తయారైంది. ధనిక వర్గాలు, నగర ప్రాంతాలు, ఆధునిక జీవన విధానం ఉన్న రాష్ట్రాలు ఎక్కువ ఒబెసిటీ, అధిక బరువు సమస్యకు ప్రభావితమవుతున్నాయి. ఈ ధోరణి మారుతున్న జీవనశైలికి కారణమని అధ్యయనం పేర్కొంది. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగం ఎక్కువగా ఉండడం, ఆహార శైలీ మార్పు, శారీరక శ్రమ లేకపోవడం, ఆధునిక జీవనశైలి వంటి అంశాలు అధిక బరువు, ఊబకాయానికి ప్రధాన హేతువులవుతున్నాయి. ప్రతీ నాలుగు ధనవంతుల కుటుంబాల్లో ఒక కుటుంబంలోని వారందరినీ అధిక బరువు సమస్య వేధిస్తోంది. దేశంలోని 17.3 శాతం సంపన్న కుటుంబాల్లో ఊబకాయం ఇబ్బంది పెడుతోంది. షెడ్యూల్డ్ జాతుల (ఎస్టీ) వారిలో ఊబకాయం అత్యల్పంగా 4.2 శాతం మాత్రమే నమోదైంది.

# ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

**ఢిల్లీ:** ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా మన వంటింట్లో గ్యాస్ బాంబ్ పేలి అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్ట్రోక్ తగిలే ప్రమాదం ఉంది. వంట ?గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది. దేశీయ అవసరాలకు మన వద్ద 15–16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం. దీంతో, గ్యాస్ టెన్షన్ మొదలైంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల కారణంగా ప్రపంచ దేశాలపై మరో భారం పడనుంది. వంట గ్యాస్ సిలిండర్ మరింత భారం కానుంది. హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ కష్టాలు రానున్నాయి. ప్రస్తుతానికి ఎల్‌పీజీ అవసరాల్లో భారత్‌కు అధిక శాతం పశ్చిమాసియా నుంచే దిగుమతి జరుగుతోంది. దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది. సౌదీ, యూఏఈ, ఖతార్ నుంచి భారత్‌కు 95 శాతం ఎల్‌పీజీ దిగుమతులు జరుగుతున్నాయి.

**మూడింట రెండు అటు నుంచే..**

దేశంలో వాడే ప్రతీ మూడు వంట గ్యాస్ సిలిండర్లలో రెండు పశ్చిమాసియా నుంచి దిగుమతి చేసుకున్నవే ఉన్నాయి. ఈ నేపథ్యంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌కు ప్రత్యామ్నాయాలు వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశీయ అవసరాలకు మన వద్ద 15–16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మూతపడితే గ్యాస్ సరఫరాకు తీవ్ర ఆటంకం కలగనుంది. ఇదే సమయంలో మరో విధంగా గ్యాస్ సరఫరా చేసుకుంటే ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

**ఎరువులపై ప్రభావం..**

మరోవైపు.. హర్మూజ్ జలసంధి ప్రభావం ఇటు వ్యవసాయ రంగంపై కూడా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎరువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇరాన్‌లో అధిక మొత్తంలో అమ్మోనియా దొరుకుతుంది. పలు దేశాలకు ఇరాన్ నుంచే అమ్మోనియా ఎగుమతులు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ఇరాన్ నుంచి అమ్మోనియా ఆగిపోతే మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**చమురు నిల్వలు ఓకే..**

ఇదిలా ఉండగా.. అమెరికా దాడికి నిరసనగా హర్మూజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. అయితే, తుది నిర్ణయానికి అత్యున్నత భద్రతా సంస్థ ఆమోదం అవసరం. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే ఈ ఇరుకైన మార్గం ద్వారా ప్రపంచంలో పెద్ద చమురు వ్యాపారం జరుగుతుంది. అలాంటి దీన్ని మూసివేస్తే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరగనున్నాయి. అయితే, భారత్‌లో కొన్ని వారాల పాటు ఇంధన అవసరాలు తీర్చేందుకు తగినంత చమురు అందుబాటులో ఉన్నది. భారత్ అనేక మార్గాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు.

**రష్యా నుంచి..**

భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు కాగా.. గ్యాస్ దిగుమతిలో నాలుగో స్థానంలో ఉన్నది. ప్రభుత్వం రెండు వారాలుగా పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని.. ప్రధాని మోదీ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా సరఫరాను వైవిధ్యంలో తీసుకువచ్చామని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఇప్పుడు హర్మూజ్ జలసంధి నుంచి ఎక్కువగా తీసుకురావడం లేదని పేర్కొన్నారు. భారత్ మొత్తం రోజుకు 55లక్షల బ్యారెల్స్ చమురు దిగుమతిలో దాదాపు 20 లక్షల బ్యారెల్స్ మాత్రమే ఈ జలసంధి ద్వారా వస్తున్నది. అయితే, గతకొన్ని సంవత్సరాలుగా రష్యా, అమెరికా, బ్రెజిల్ తదితర దేశాల నుంచి చమురు సరఫరాను పెంచింది. రష్యా నుంచి వచ్చే చమురు హర్మూజ్ మార్గం ద్వారా రాదు. ఇది సూయజ్ కాలువ.. కేప్ ఆఫ్ గుడ్ హోప్.. పసిఫిక్ మహాసముద్రం ద్వారా వస్తుంది. యూఎస్, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా నుంచి సరఫరా ఖరీదైనప్పటికీ ఆచరణీయమైన ఎంపికగా మారాయని.. ఇంధన సరఫరా స్థిరత్వాన్ని నిర్ధారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు.

## ప్రతిపక్షాన్ని చులకన చేస్తే ప్రజలు సహించరు

రాయిచూర్

ప్రతిపక్ష పార్టీలను అల్పంగా భావిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వైఖరిని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తప్పుబట్టారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఏర్పాటైన అఖిలపక్ష భేటీకి రెండు సందర్భాల్లోనూ ప్రధాని మోదీ రాకపోవడం ప్రతిపక్షాలంటే ఆయనకున్న గౌరవం ఏపాటిదో తెలుస్తోందని వ్యాఖ్యానించారు. అఖిలపక్ష భేటీకి దేశవ్యాప్తంగా ఉన్న నాయకులంతా రాగా, ప్రధాని మోదీ ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. బదులుగా బిహార్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీకి వెళ్లారని ఎత్తి చూపారు. ఇలాంటి వైఖరిని ప్రజలు హర్షించరని, ముఖ్యంగా దేశ యువత సహించబోదని ఆయన హెచ్చరించారు. దేశం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలోని రాయిచూర్‌లో సోమవారం జరిగిన బహిరంగం సభలో ఖర్గే ప్రసంగించారు. 'కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టన బెట్టుకున్నారు. ప్రతీకారంగా మన సైన్యం పాక్ భూభాగంపై దాడి జరిపి ఉగ్రవాదులను ఏరిపారేసింది. యావత్తూ దేశం, సైనిక బలగాలు ఏకమై దేశానికి రక్షణగా నిలవగా, కొందరు వ్యక్తులు మాత్రం ఇదంతా తమ ఘనతేనని చెప్పుకుంటున్నారు'అని ఖర్గే పేర్కొన్నారు. ఆ వ్యక్తులు ఆర్మీలో కెప్టెన్, కల్నల్, లెఫ్టినెంట్ కల్నల్‌గా పనిచేసిన వారైతే దేశం కోసం పోరాడినందుకు గాను మనం ప్రశంసించి ఉండేవారం. కానీ, అలాంటిదేమీ లేకుండానే గొప్పలు పోతున్నారు'అని మోదీ సర్కారుపై పరోక్షంగా విమర్శలు కురిపించారు. మళ్లీ ట్రంపే అమెరికా అధ్యక్షుడిగా రావాలంటూ అమెరికాలో నినదించిన ప్రధాని మోదీ..మన వస్తు వులపై భారీగా ట్యాక్సులు విధించినా ఒక్క మాటకూడా మాట్లాడలేదని ఆరోపించారు.

## ఉప ఎన్నికల్లో ఆప్ హవా



న్యూఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా పరాజయం పాలైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్).. గుజరాత్, పంజాబ్‌లలో జరిగిన ఉప ఎన్నికల్లో రెండు చోట్ల విజయబావుటా ఎగురవేసింది. గుజరాత్‌లో రెండు స్థానాలకు, పంజాబ్, కేరళ, బెంగాల్లో ఒక్కో సీటుకు ఈ నెల 19న పోలింగ్ జరిగింది. సోమవారం ఓట్ల లెక్కింపు జరిగింది. గుజరాత్‌లో విసావదర్ స్థానంలో ఆప్, కడీ(ఎస్సీ) నియోజకవర్గంలో బీజేపీ గెలిచాయి. 3 దశాబ్దాలుగా రాష్ట్రంలో బీజేపీ ఆధిపత్యం ప్రదర్శిస్తున్నా.. జునాగఢ్ జిల్లాలోని విసావదర్‌లో మాత్రం 2007 నుంచి గెలవకపోవడం విశేషం. 2023లో ఆప్ ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ పార్టీకి, శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఇక్కడి నుంచి బరిలోకి దిగిన ఆప్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ ఇటాలియా తన సమీప బీజేపీ ప్రత్యర్థి కిరీట్ పటేల్‌పై 17,554 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మెహసానా జిల్లా కడీలో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర చావ్డా.. కాంగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై 39,452 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. పంజాబ్‌లోని లూథియానా పశ్చిమ స్థానాన్ని ఆప్ నిలబెట్టుకుంది. ఆ పార్టీ అభ్యర్థి, ఎంపీ సంజీవ్ అరోరా.. సమీప కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై 10,637 ఓట్ల తేడాతో గెలిచారు. ఇక్కడ బీజేపీకి 20,323 ఓట్లు రాగా.. శిరోమణి అకాలీదళ్‌కు కేవలం 8,203 ఓట్లు మాత్రమే దక్కాయి. కేరళలో సీఎం పినరయి విజయన్ సారథ్యంలోని పాలక ఎల్‌డీఎఫ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వయనాడ్ లోక్‌సభ పరిధిలోని నీలాంబర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి ఆర్యదన్ షౌకత్.. సీపీఎం అభ్యర్థి స్వరాజ్‌పై 11,077 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఎల్‌డీఎఫ్ తన సిటింగ్ స్థానాన్ని ఉప ఎన్నికల్లో కోల్పోవడం ఇదే ప్రథమం. అలాగే విజయన్ రెండో టర్మ్‌లో నాలుగు స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే సీపీఎం ఒక్క సీటు కూడా గెలవలేదు. ఇక బెంగాల్లోని కాళీగంజ్ స్థానాన్ని టీఎంసీ భారీ మెజారిటీతో నిలబెట్టుకుంది. గత ఎన్నికల్లో ఇక్కడ గెలిచిన టీఎంసీ నేత నసీరుద్దీన్ అహ్మద్ మరణంతో ఆయన కుమార్తె ఆలీఫా అహ్మద్ టీఎంసీ తరపున పోటీచేశారు. ఆమె తన సమీప బీజేపీ ప్రత్యర్థి ఆశిష్ ఘోష్‌పై 50,049 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇదిలా ఉండగా, సంజీవ్ అరోరా లూథియానా వెస్ట్ ఉప ఎన్నికలో విజయం సాధించడంతో ఆయన స్థానంలో పంజాబ్ నుంచి తాను రాజ్యసభకు వెళ్తానంటూ వస్తున్న వార్తలను ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఖండించారు. తాను ఎగువసభకు వెళ్లడం లేదని స్పష్టంచేశారు. అరోరా రాజ్యసభ స్థానానికి రాజీనామా చేశాక ఎవరిని ఎంపిక చేయాలో తమ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) నిర్ణయిస్తుందన్నారు.

## 350కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా



**కీవ్:** కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో..కీవ్‌పై 350కి పైగా డ్రోన్లు, 11 క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో 10మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా.. అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసం అయినట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని..వారిని బయటకు తీసుకువచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని.. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. కీవ్‌పై చేసిన దాడిలో రష్యన్ దళాలు ఉత్తర కొరియాకు చెందిన ఆయుధాలను ప్రయోగించాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇదే విధంగా కిమ్ మాస్కోకు ఆయుధాలను, సైన్యాన్ని పంపిస్తే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలనే తమ డిమాండ్‌ను సోమవారం యూకే పర్యటనకు వెళ్లిన తమ దేశ రక్షణ మంత్రి మరోసారి ప్రపంచ దేశాలకు వినిపించనున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఈ వారం హేగ్‌లో జరిగే నాటో శిఖరాగ్ర సమావేశానికి ముందు తాను లండన్‌లో ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌తో సమావేశం అవ్వనున్నట్లు తెలిపారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని జెలెన్‌స్కీ పశ్చిమ దేశాలను కోరారు. ప్రజలు నివాసం ఉండే భవనాలే లక్ష్యంగా రష్యా దాడి చేసిందని, వాటిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. మాస్కో యుద్ధాన్ని పొడిగిస్తోందని ప్రతీరోజు ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు తీస్తోందని వాపోయారు. అమెరికా మౌనం వల్ల తమ దేశంలో పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా.. కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు తమకు చెందుతాయని అంగీకరించడం వంటివి నెరవేరిస్తే యుద్ధం ముగింపుపై ఆలోచిస్తామని పుతిన్ పలుమార్లు పేర్కొన్నారు.

# తెలుగు కథకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన పాలగుమ్మి

తెలుగు కథా సాహిత్యంలో ప్రముఖ రచయిత పాలగుమ్మి పద్మరాజు. అయన తన జీవిత కాలమంతా రచనలతోనే జీవనం సాగించారు. పాలగుమ్మి పద్మరాజు 1915 జూన్ 24న పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలంలోని తిరుపతిపురంలో జన్మించారు. విద్యాభ్యాసం స్వస్థలంలోనూ, ఇతర ప్రాంతాల లోనూ పూర్తి చేసుకున్న ఆయన 1939వ సంవత్సరం నుండి 1952 వరకు కాకినాడలోని పీ.ఆర్. ప్రభుత్వ కళాశాలలో సైన్సు లెక్చరర్‌గా విధులు నిర్వహించారు.తన పంతొమ్మిదో యేట నుంచే రచనలు మొదలు పెట్టారు. మొదట ఛందోబద్ధంగా పద్యాలు రాసి తర్వాత వచనం లోకి వచ్చారు. పాలగుమ్మి పద్మరాజు తన సాహిత్య జీవన యానంలో 60 కథలు, ఎనిమిది నవలలు, 30 కవితలు... ఇంకా లెక్కలేనన్ని నాటికలు మరియు నాటకాలను రచించారు. ఆయన రాసిన 60 కథలలో గాలివాన, పడవ ప్రయాణం, ఎదురు చూసిన ముహూర్తం అనే మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. తెలుగు మీద ఎంత పట్టు ఉందో ఇంగ్లిష్ మీద కూడా అంతే అధికారం ఉంది. అందుకే తాను రాసిన కథానికలను తానే ఆంగ్లంలోకి తర్జుమా చేసుకునే వారు. ఆ క్రమంలోనే 1958లో అంతర్జాతీయ కథానికల పోటీలో 'గాలివాన' కథ రాసి పంపితే బహుమతి వచ్చింది. "గాలివాన" తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మికే చెందుతుంది. ఈ కథను ప్రపంచం లోని అనేక బాషలలోకి అనువదించారంటే ఆ నవల సాహితీ ప్రపంచంలో ఎంతగా పేరు తెచ్చుకుందో అర్థం అవుతుంది. అయన మొదటి కథ "సుబ్బి". ఎన్నో కథలు రాసినప్పటికీ వాటిలో ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చిన కథ "గాలివాన" మాత్రమే. ఈ కథ 1952వ సంవత్సరంలో న్యూయార్క్‌లోని "హెరాల్డ్ ట్రిబ్యూన్"వారు నిర్వహించిన ప్రపంచ కథల పోటీలలో రెండువ బహుమతిని గెలుచుకుంది. ఈ పోటీలకు మొత్తం 23 దేశాల నుంచి 59 కథలు ఎంపిక కాగా, అందులో భారత దేశం నుంచి మూడు కథలు ఎంపికవగా.. అందులో గాలివాన ఒకటి. అలా తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మి పద్మరాజుకే చెందుతుంది. ఆయన రాసిన నవలలో బతికిన కాలేజీ, నల్లరేగడి, రామరాజ్యానికి రహదారి, రెండో అశోకుడి మూన్నాళ్ల పాలన మొదలైన రచనలు ముఖ్యమైనవి. ఆయన రాసిన కవితలు, పద్యాలు, పాటలు, కథానికలు, నవలలు. రేడియో నాటకాల గురించి అందరికీ తెలిసినా సినిమా రచనల గురించి చాలా మందికి తెలియదు. ఆయన సినిమా ప్రవేశం కృష్ణశాస్త్రి ద్వారా జరిగింది. నాటికే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు సినిమాలకు పాటలు రాస్తున్నారు. బిఎన్‌రెడ్డి



సినిమా తీయాలనుకున్న సంగతి తెలిసి పద్మరాజుకు కబురు చేస్తే మద్రాసు వెళ్లారు. 1954వ సంవత్సరంలో ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, తాను వాహినీ పతాకం కింద నిర్మించిన "బంగారు పాప" అనే చిత్రానికి మాటలు రాయమని పద్మరాజును కోరారు. అప్పటి నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు అనేక సినిమాలకు కథలు, పాటలు పాలగుమ్మి కలంనుంచి జాలు వారాయి. 'బంగారుపాప' సినిమాలో కోటయ్య పాత్ర ఎస్‌వి రంగారావుకు చాలా పేరు వచ్చింది. 'ఇటువంటి పాత్ర మళ్లీ నాకు దొరకలేదు' అని ఎన్నోసార్లు చాలామందితో సంబరంగా అనేవారట. ఆ తరవాత 'రంగుల రాట్నం' చిత్రానికి కథ మాటలు రాశారు. ఆ కథకు నంది అవార్డు వచ్చింది. రంగుల రాట్నం నటుడు చంద్రమోహన్ పాత్రకు ప్రాణం పోసి, ఆయనను చిత్ర సీమలో నిలబెట్టింది. తర్వాత భావ నారాయణ తీసిన 'గోపాలుడు భూపాలుడు' జానపద చిత్రానికి కథ, మాటలు అందించారు. మురారి నిర్మాణంలో వచ్చిన 'సీతామాలక్ష్మి' చిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. సినిమా అంటే అవగాహన ఉండి పాటలు, మాటలు, కథ, దర్శకత్వం, స్క్రీన్‌ప్లే, సంగీతం,.. అన్ని శాఖల లోనూ పని చేశారు. దేవుడిచ్చిన భర్త, బికారి రాముడు... చిత్రాలకు దర్శకత్వం వహించారు. మొత్తం 30కి పైగా సినిమాలకు పని చేశారు. ఎడిటింగ్, ప్రాసెసింగ్, బ్లాక్ అండ్ వైట్ నుంచి కలర్ దాకా అన్నీ చూసి నేర్చుకున్నారు. శ్రీరాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ సినిమాకు పాటలు రాయడానికి కృష్ణశాస్త్రి రావడం కొంచెం ఆలస్యం అయితే పద్మరాజు తో ఒక పాట రాయించారు, అదే 'రాకోయీ అనకోని అతిథి'. అంతకు ముందే 'భక్త ప్రహ్లాద' చిత్రానికి 'జననీ వర దాయనీ భవానీ' అనే గీతం కూడా రచించారు. దాసరిగారితో చాలా సినిమాలు చేశారు. దాసరి, పద్మరాజును 'మా గురువు గారు' అనే వారు. దాసరి, పద్మరాజు వద్ద రైటర్‌గా పని చేశారు. దాసరి ఒకేసారి నాలుగైదు సినిమాలు తీయడం వల్ల పద్మరాజు సలహాలను ఎక్కువగా అడిగేవారు. తరువాత భక్త శబరి, బంగారు పంజరం లాంటి అనేక సినిమాలలో పాలగుమ్మి పనిచేసినా... తన సినిమాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, వ్యాపారపరంగా నష్టాలను చవి చూశాయి. పాలగుమ్మి దర్శకుడిగా "బికారి రాముడు" అనే సినిమాను తీసినా అది కూడా విజయవంతం కాలేదు. ఆ తరువాత పాలగుమ్మి నవల "నల్లరేగడి"ని "మాఊరి కథ" అనే పేరుతోనూ, "పడవ ప్రయాణం" అనే కథను "స్త్రీ" పేరు తోనూ సినిమాలు తీశారు. సాహితీ వినీలాకాశంలో వెలుగులు విరజిమ్ముతూ, ప్రత్యేక గుర్తింపు పొందిన అచ్చ తెలుగు రచయిత పాలగుమ్మి పద్మరాజు 1983 ఫిబ్రవరి 27న మరణించారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం

ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, భద్రత, వాణిజ్యంపై గణనీయమైన దుష్పరిణామాలను కలిగి ఉంది. ఈ యుద్ధం కేవలం తాజా ఘర్షణల పర్యవసానం కాదు, ఇది అనేక దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ, మతపరమైన, వ్యూహాత్మక విభేదాల ఫలితం. ఈ రెండు దేశాలు భౌగోళికంగా పక్కపక్కన లేనప్పటికీ, వాటి మధ్య వైరం పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాలకు కీలకమైనది. ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా, భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఈ యుద్ధం కీలక పరిణామాలకు దారితీస్తుంది. భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85% దిగుమతులపై ఆధారపడి ఉంది. హార్ముజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతాయి. చమురు ధరలు పెరిగితే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఎటిఎఫ్) వంటి ఇంధన ధరలు కూడా పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి విలువ బలహీనపడే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువులతో సహా అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్‌కు ఆసియాలో భారతదేశం రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. బాస్మతి బియ్యం, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి వస్తువులను భారత్ ఇజ్రాయెల్‌కు ఎగుమతి చేస్తుంది. యుద్ధం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మధ్యప్రాచ్య దేశాలకు భారతదేశం చేసే ఎగుమతుల కోసం బీమా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులను ప్రభావితం చేస్తుంది. ఎర్ర సముద్రం గుండా వాణిజ్య మార్గాల్లో అంతరాయం ఏర్పడితే, షిప్పింగ్ ఖర్చులు, డెలివరీ సమయాలు పెరుగుతాయి. ఇది అంతర్జాతీయ సరఫరా గొలుసులను దెబ్బతీస్తుంది. మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెరిగే కొద్దీ, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు పెరుగుతాయి. భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా దీనికి మినహాయింపు కాదు.పెట్టుబడిదారులు అనిశ్చితి సమయంలో బంగారం వంటి 'సురక్షిత ఆశ్రయం' ఆస్తులలో పెట్టుబడులు పెడతారు. ఇది స్టాక్ మార్కెట్ల నుండి నిధులను మళ్లిస్తుంది. అనిశ్చితి పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ కార్మికుల భద్రత, వారి స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం కూడా ఒక ఆందోళన కలిగించే అంశం. భారత్‌కు ఇజ్రాయెల్, ఇరాన్ రెండింటితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో సహకారం ఉంది. ఇరాన్ నుండి గతంలో పెద్ద ఎత్తున చమురును దిగుమతి చేసుకునేది, ఆంక్షలు ఉన్నప్పటికీ వారితో సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ పరిస్థితులలో ఏ వైపు మొగ్గు చూపినా దౌత్యపరమైన సవాళ్లు ఎదురవుతాయి. ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమ ఆసియాకు తీవ్ర అస్థిరత, ఆర్థిక సంక్షోభం, మానవతా సవాళ్లను తెచ్చిపెడు తుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో, నియంత్రిం చడంలో అమెరికా పాత్ర కీలకమైనది. అయితే అది ఇజ్రాయెల్ భద్రతకు తన నిబద్ధతను, ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం మధ్య సమతుల్యతను సాధిం చాల్సి ఉంటుంది. అదే సమయంలో ఈ యుద్ధం భారతదే శానికి ఆర్థికంగా గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. ఇంధనభద్రత, ద్రవ్యోల్బణ నియంత్రణ, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

# పాత్రికేయ దిగ్గజం జి.వి. కృపానిధి

తెలుగు నేలపై జన్మించి ఆంగ్ల పత్రికా రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తెలుగు వారు ఎందరో ఉన్నారు. అలా స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం కూడా తమ సత్తా చాటుకున్నారు. ఆంగ్ల భాషపై పట్టు, పాత్రికేయ విలువల పట్ల తమ నిబద్ధత నిరూపించు కున్నారు. అలాంటి వృత్తి నిబద్ధత కలిగిన వారిలో చాలా మంది పేర్లు నేటి తరానికీ తెలియవు. లంకా సుందరం, కోటంరాజు పున్నయ్య, మానికొండ చలపతి రావు, కోటంరాజు రామారావు, ఖాసా సుబ్బారావు, వరదరాజులు నాయుడు, జి.ఎస్ భార్గవ, జి.కె. రెడ్డి, కుందూరి ఈశ్వరదత్తు, సి. వై.చింతామణి, కె.వి రామశర్మ, మల్లాది రామారావు, జి.వి కృపానిధి, సి.వి.హెచ్ రావు, ఎ.ఎస్ రామన్, మొదలైన వారెందరో మేధావులు ఉన్నారు.వారిలో పలు ఆంగ్ల పత్రికలలో తన సత్తా చాటిన అనుభవశాలి, పత్రికా సంపాదకులు జి.వి. కృపానిధి ఒకరు. కృపానిధి 1896, జూన్ 24వ తేదీన కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో జన్మించారు. అయన విద్యాభ్యాసం మచిలీపట్నంలో జరిగింది. తరువాత మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎ.ఆనర్స్ చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనారు. మద్రాసు న్యాయ కళాశాలలో చదివి బి.ఎల్. పట్టా పొందారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసు నుండి ఒక ఆంగ్ల దినపత్రిక ప్రారంభించాలని నిర్ణయించుకుని 1928, అక్టోబరు 28 నుండి స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికను ప్రకటించారు. కృపానిధి పత్రికలో మొదట కార్యాలయ నిర్వహణలో బాధ్యత వహించి తరువాత పత్రికా సంపాదక వర్గంలో సహాయ సంపాదకుడిగా చేరారు. ఆ పత్రిక ప్రారంభం నుండి 1935లో నిలిచిపోయే సమయానికి మూడు నెలల ముందు వరకు ఈ పత్రికలో పనిచేశారు. అయన ఇండియన్ న్యూస్ క్రానికల్ అనే పత్రికను స్థాపించిన వారిలో ఒకరు. ఆ పత్రిక 1947–50ల మధ్యకాలంలో వెలువడింది. కృపానిధి ఈ పత్రికకు అసోసియేటెడ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. స్వరాజ్య పత్రిక నుండి వచ్చిన తరువాత ఢిల్లీలో దేవదాస్ గాంధీ సంపాదకత్వంలో వచ్చిన హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో స్పెషల్ కరెస్పాండెంట్‌గా ప్రవేశించి కొంత కాలం పార్లమెంట్ కార్యకలాపాలను నివేదించిన విలేఖరిగా ఆ పదవిలో ఉండి, ఆ తర్వాత పత్రిక సంయుక్త సంపాదకునిగా (జాయింట్ ఎడిటర్)గా పనిచేశారు. స్వాతంత్ర్య సముపార్జన తర్వాత కృపానిధి ఆ పత్రికకు కొంతకాలం అసోసియేట్ ఎడిటర్ హోదాలో కూడ పనిచేశారు. ఆయన సుమారు 15 సంవత్సరాలు హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో వివిధ హోదాలలో పనిచేశారు. హిందుస్తాన్ టైమ్స్ పత్రిక నుండి బయటకు వచ్చి, తర్వాత సౌత్ ఇండియా బుక్ ట్రస్ట్ ఛైర్మన్‌గా మూడు సంవత్సరాలు పనిచేసారు. తన సేవలు పత్రికా రంగానికే పరిమితం కావాలని పునరాలోచించి, తిరిగి పత్రికా రంగంలోనికే వెళ్ళి, బెంగుళూరు నుండి వెలువడే డెక్కన్?హెరాల్డ్ దినపత్రికలో పోతన్ జోసెఫ్ తర్వాత సంపాదకులుగా చేరారు. ఆ పత్రికకు 1958 నుండి 1966 వరకు మధ్య కాలంలో సంపాదకునిగా పనిచేశారు. డెక్కన్ హెరాల్డ్ పత్రికనుండి విరమించిన తరువాత ఆయన బెంగళూరులోనే తన విశ్రాంత జీవితాన్ని గడుపుతూ ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా వివిధ పత్రికలకు రచనలు చేశారు. పాత్రికేయులుగా, సంపాదకులుగా ఆంగ్ల పత్రికలలో విశిష్ట సేవలందించిన తెలుగువారిగా, కీర్తి ప్రతిష్టలను గడించిన కృపానిధి తమ 75వ యేట 1970, మే 5వ తేదీన బెంగుళూరులో మరణించారు. జర్నలిస్టులకు ఆదర్శనీయులుగా, మార్గదర్శకులుగా నిలిచారు.

# భారతీయ తత్త్వశాస్త్రానికి మార్గదర్శక దీపస్తంభాలు

భారతీయ తత్వశాస్త్రం, వేదాంత సిద్ధాంతం, సంస్కృత సాహిత్య పరిష్కారానికి తన జీవితాన్నే అంకితం చేసుకున్న మహా మనిషి పుల్లెల శ్రీరామ చంద్రుడు (అక్టోబరు 24, 1927 – జూన్ 24, 2015). 20వ శతాబ్దపు భారతీయ పండిత లోకంలో ఆయన ఒక వెలుగొందిన నక్షత్రంగా నిలిచారు. సంస్కృత భాష పట్ల అపారమైన ప్రేమ, వేదాల మీద లోతైన అవగాహన, తత్త్వ గ్రంథాలపై నిబద్ధత, విశ్లేషణ సామర్థ్యం ఆయన్ను ఋషి సమానంగా చేసి మానవ సంస్కృతిలో అమర చరిత్రగా నిలిపాయి. ఆయన జీవితం ఒక నిరంతర విజ్ఞానాధ్యయన ప్రయాణం. జీవన ధ్యేయంగా సంస్కృతం, తత్త్వ చింతనను స్వీకరించి, అన్వేషణను, అధ్యయనాన్ని, బోధనను త్రిబంధంగా మలిచిన వారిలో పుల్లెల ప్రథమ శ్రేణిలో నిలిచారు. పాండిత్యంలో, వ్యాస రచనలో, ఉపనిషత్ వ్యాఖ్యానంలో, వేదాంత విశ్లేషణలో ఆయనకు సమకాలీనుల్లో సాటి లేరు. ఆయన పదునైన తత్త్వ దృష్టి, సారగ్రాహిత్యం, భాషా పటిమ ఆయన రచనల్లో ప్రతిఫలించి, భక్తజన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. 1927 అక్టోబరు 24న తూర్పుగోదావరి జిల్లా ఐనవోలు మండలం ఇందుపల్లి గ్రామంలో పుల్లెల సత్యనారాయణ శాస్త్రి, సత్యవతి దంపతులకు జన్మించిన శ్రీరామ చంద్రుడు చిన్ననాటి నుంచే పాండిత్య వాతావరణంలో ఎదిగారు. తండ్రి వద్దే పంచ కావ్యాలు, నైషధం, అనర్ఘ రాఘవం వంటి ప్రాచీన కావ్యాలను, సిద్ధాంత కౌముదిని అధ్యయనం చేశారు. ఆయన విద్యారంభం నరేంద్రపురం లోని సంస్కృత పాఠశాలలో మొదలై మైలాపూర్ సంస్కృత కళాశాలలో వేదాంత శిరోమణి విద్యతో పరిపుష్టి చెందింది. ఆంగ్ల భాషను వి.వెంకటాచలం అనే సహపాఠి వద్ద నేర్చుకొని, హిందీలో విశారదగా ఉత్తీర్ణులై మలికిపురం హైస్కూలులో హిందీ పండితుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. విద్య పట్ల ఉన్న అసాధారణ అభిరుచి ఆయనను అనేక విశ్వ విద్యాలయాల దాకా తీసుకెళ్లింది. బెనారస్ హిందూ యూనివర్సిటీలో అలంకార శాస్త్రంలో ఎం.ఎ., ఆంగ్లంలో ఎం.ఎ., హిందీలో ఎం.ఎ. పూర్తి చేశారు. 1966లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పీహెచ్.డి పొందారు. జశీత్‌తీఱఎబ్‌ఱశీఅం శీట ్ఖఱఅఎ్ఖతీఖయిఖ జీఖస్త్రఖఅఖ్ఫ్ఘ్ఖ్ శీ ్ఖఱఅంనతీఱ్‌్రాశీవ్‌ఱఎం అనే అంశంపై చేసిన పరిశోధన ఆయన్ను తత్త్వ సాహిత్యంలో అధ్యయన శ్రేణి లోనూ, విశ్లేషణా దృష్టి లోనూ అగ్రగామిగా నిలిపింది. ఉద్యోగ జీవితంలో మలికిపురం నుండి అమలాపురం, వరంగల్, హైదరాబాద్, తిరుపతి వరకు వివిధ కళాశాలల్లో సంస్కృత పండితునిగా, లెక్చరర్‌గా, ప్రొఫెసర్‌గా సేవలందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో సంస్కృత విభాగ అధిపతిగా, సంస్కృత అకాడెమీ డైరెక్టర్‌గా, సురభారతి సమితి కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన బోధనా శైలి లోతైన తత్త్వాన్ని సరళంగా వివరిస్తూ, శిష్యులకు ఆధ్యాత్మిక అధ్యయనంలో ఆరాటాన్ని కలిగించేదిగా ఉండేది. ఆయన రచనలు భారతీయ తత్త్వ శాస్త్రానికి మార్గదర్శక దీప స్తంభాలు. ఉపనిషత్తులపై ఆయన చేసిన వ్యాఖ్యానాలు – ఐతరేయ, కేన, కఠ, మాండూక్య, ఇశావాస్య, శ్వేతాశ్వతర, బృహదారణ్యక – విశ్లేషణా దృష్టిలో, భాషా నైపుణ్యంలో, తత్త్వనిష్ఠలో అత్యున్నతంగా నిలిచాయి. వేదాంత ప్రసారం కోసం రాసిన శంకర విజయం, ఉపనిషత్తుల సారం, శ్రీరామకృష్ణ పరమహంస చరితం, భగవద్గీత భావ దీపిక, వేదాంత దర్శనం, భారతీయ తత్త్వశాస్త్ర పరిచయం వంటి గ్రంథాలు ఆధ్యాత్మిక విభూతుల దృష్టికీ, సాధారణ పాఠకుల ప్రశ్నలకూ సమాధానాలుగా నిలిచాయి. బ్రహ్మసూత్ర శంకర భాష్యానికి తెలుగులో వ్యాఖ్యానం, భరతముని నాట్య శాస్త్రానికి తెలుగు వ్యాఖ్యానం, మహాభారత. సార సంగ్రహం" తో పాటు, శ్రీ వాల్మీకి రామాయణము (అనువాదం – 10 సంపుటాలు), అలంకార శాస్త్రంలో 16 గ్రంథాలకు తెలుగులో వ్యాఖ్యానం వ్రాసిన ఏకైక పండితులు పుల్లెల. తమ పదునాలుగవ యేట నుండి రచనలు చేయడం ప్రారంభించారు. తెలుగు, సంస్కృత, ఆంగ్ల భాషలలో 200లకు పైగా పుస్తకాలను వెలువరించారు. ఆయన భాషాశైలి శాస్త్రీయంగా ఉండి కూడా అర్థవంతంగా ఉంటుంది. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం భాషల్లో సమానమైన పట్టు కలిగిన పుల్లెల శ్రీరామ చంద్రుడు మల్టీ లింగ్వల్ స్కాలర్‌గా అంతర్జా తీయంగా గుర్తింపు పొందారు. భాషల మధ్య మాధుర్యాన్ని, తత్త్వాల మధ్య అన్వయాన్ని, భావాల మధ్య సంస్కారాన్ని నిర్మించిన తత్త్వవేత్త ఆయన. ఆయనకు భారత ప్రభుత్వం 2011లో పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది. కేంద్ర సాహిత్య అకాడెమీ నుండి ఉత్తమ అనువాద పురస్కారం (1996), ఉత్తమ సాహితీ విమర్శ పురస్కారం (2002) లభించాయి. బిర్లా ఫౌండేషన్ వాచస్పతి పురస్కారం (2004), మహామహోపాధ్యాయ బిరుదు, తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ (2011), కేంద్ర రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ గౌరవ డి.లిట్ (2013), సి.పి. బ్రౌన్ అకాడమీ తెలుగు భాషా పురస్కారం (2011) తదితర ఎన్నో అవార్డులతో ఆయన్ను సత్కరించారు. రాష్ట్రపతి పురస్కారం, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల విశిష్ట సత్కారాలు ఆయన సేవలకు గౌరవ సూచకాలు. విద్యార్థులపై ఆయనకున్న మక్కువ, ఉపాధ్యాయ ధర్మంపై ఆయనకున్న నిబద్ధత ఆయనను గౌరవప్రదమైన గురువుగా మార్చాయి. పరిశోధన పరంగా విద్యార్థులకు సహకరించడంలో ఆయన చిరస్థాయిగా గుర్తింపు పొందారు. జ్ఞానాన్ని వితరణగా పరిగణించి, అధ్యయనాన్ని సాధనగా స్వీకరించి, తన శిష్య బృందానికి దారి దీపంగా నిలిచారు. శిష్యులు ఆయనకు కనకాభిషేకం చేసి, తన తత్త్వ ప్రయాణానికి అక్షర సాక్ష్యం ఇచ్చారు.ఆయన చివరి రోజుల్లో అనారోగ్యంతో బాధ పడుతూ, 2015 జూన్ 24న హైదరాబాద్ బంజారా. హిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. భారతీయ తత్త్వ విజ్ఞానానికి జీవ రూపం ఇచ్చిన పుల్లెల శ్రీరామ చంద్రుడు, తన జీవితాన్ని ధర్మ సిద్ధాంతానికి, వేదాంత ప్రచారానికి అంకితం చేశారు. ఆయన రచనలు, బోధనలు, జీవన ఆదర్శం భావితరాలకు బోధనా చరిత్రగా నిలిచిపోతాయి. పుల్లెల శ్రీరామ చంద్రుడి జీవితకథ, భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞాన సముపార్జనకు వెలకట్టలేని సంపద. భావితరాల్ని ప్రభావితం చేసే ఆయన సాహిత్య ప్రస్థానం, తపస్సుతో కూడిన పాండిత్యం, నిరంతర అధ్యయన సంకల్పం భారతీయ సంస్కృతిని, తత్త్వ దృష్టిని పదిలంగా నిలిపే శాశ్వత దీపం. అలాంటి మహానుభావుని వర్ధంతి (జూన్ 24) రోజున మనం ఆయనకు జ్ఞాపకార్థాంజలి ఘటించాల్సిందే.

# సర్వే నెంబర్ 80 లో గుడిసెలు వేసుకున్న 150 మంది పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య





**భూధాన్ పోచంపల్లి, ( ప్రభాత సూర్య):** జలాల్ పూర్ గ్రామంలోని సర్వే నెంబరు 80 లోని 12 ఎకరాల భూమిలో గుడిసెలు వేసుకున్న 150 మంది పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భూధాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలో ఇండ్లు లేని పేదలు ఒకే ఇంట్లో ఉన్న రెండు మూడు కుటుంబాలకు సంబంధించిన వారందరూ కలిసి సర్వే నెంబరు 80 లో గుడిసెలు వేసుకుంటున్న వారికి మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జి. నాగయ్య జిల్లా, మండల నాయకత్వంతో కలిసి గుడిస కేంద్రాన్ని సందర్శించి నారు. అనంతరం నిర్వహించిన సభలో నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఇల్లు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఒక్కరికి కూడా సెంటు భూమి ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మిగులు భూములు 10 లక్షలకు ఎకరాలకు పైగా ఉన్నదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వారందరికీ ఇంటి స్థలము, సాగు భూమికి రెండు ఎకరాలు చొప్పున పంపిణీ చేయడానికి అవకాశం ఉందని తెలియజేశారు. అనేక హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసం మానవుడు జీవించడానికి గాలి, నీరు, కూడు, గుడ్డతో పాటు నిలువ నీడ కోసం ఇంటి స్థలము అవసరమని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న లక్షలాది మంది పేదలకు ఇంకా నిలువ నీడ లేకపోవడం చాలా ధారణమని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్ శక్తులకు పెద్ద పెద్ద బడా పెట్టుబడిదారులకు వందలాది ఎకరాలలో భవనాలు ఉంటున్నాయని పేదోడికి మాత్రం పూరి గుడిసె కూడా లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జలాల్ పూర్ గ్రామం పాటు రాష్ట్రవ్యాప్తంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని నాగయ్య హెచ్చరించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ జలాల్ పూర్ గ్రామంలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టా సర్టిఫికెట్లు తక్షణమే ఇవ్వాలని, వారందరికీ పట్టాలు ఇవ్వడానికి స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ , స్థానిక అధికారులు చొరవ చూపాలని కోరారు. పట్టా సర్టిఫికెట్ల కోసం ఈ నెల 25న పోచంపల్లి తశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలు గుడిసె వాసులతో పాటు మద్దతు దారులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, బి.ఆర్.ఎస్ నాయకులు గోరేటి ప్రదీప్ రెడ్డి, పాలకుర్ల ఆగయ్య పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భాస్కర్, కృష్ణ, నరసింహ, పరమేష్, బాలయ్య, రంగయ్య, బాలరాజు, నరసింహ పాటు వందలాదిమంది గుడిసె వాసులు పాల్గొన్నారు

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి

## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్






**హైదరాబాద్, ( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సమూచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరసాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ





**తుర్కయంజాల్,జూన్ 23, ప్రభాత సూర్య:** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ తుర్కయంజాల్ లో గల పోచమ్మ గుడి ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమం రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు బచ్చిగళ్ళ రమేష్ ఆధ్వర్యంలో చెట్లు నట్టారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మున్సిపాలిటీలో అన్ని గ్రామాలలో చెట్లు నాటే కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ పటిష్టంగా చేపట్టింది భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఒకరైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పించే క్రమంలో చెట్లునాటే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమశిక్షణ కమిటీ సభ్యులు బోసు పల్లి ప్రతాప్,బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం,తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్, పలుస శ్రవణ్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహారెడ్డి,మైలారం బాబు,విశాల్ గౌడ్,యాదగిరి,సురేష్ గౌడ్, గుండ కృష్ణ, కంతి దర్శన్, మరియన్న,గుడ్ల దయాకర్, జంపాల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్,బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ సాధించిన అన్నెమల్ల రమేష్



**రామడుగు, ( ప్రభాత సూర్య):** రామడుగు మండలం రుద్రారం గ్రామానికి చెందిన అన్నెమల్ల రమేష్‌కు తెలంగాణా విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (హైదరాబాదు) నుంచి కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ ప్రదానం అయ్యింది. ఆయన పీహెచ్‌డీ పరిశోధన అంశం " ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అండ్ ఎకనామిక్ గ్రోత్ ఇన్ ఇండియా: ఎవిడెన్స్ ఫ్రం డిస్ట్రిక్ట్స్ ఆఫ్ తెలంగాణా స్టేట్". అన్నెమల్ల రమేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.కాం పూర్తి చేశారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పార్ట్-టైమ్ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. తన డాక్టరేట్ పరిశోధనను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. డాక్టరేట్ పొందినందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కలిసిన మండలం కాంగ్రెస్ నాయకులు



**రామడుగు( ప్రభాత సూర్య)** చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల కేంద్రానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) మంజూరు చేయించినందుకు చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ని మర్యాదపూర్వకంగా కలిసి బోకే ఇచ్చి శాలువతో సత్కరించన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్. ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, (మాజీ ఎంపీపీ) పిఎసిఎస్ కోక్కరకుంట చైర్మన్ కృష్ణారెడ్డి, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ సెల్ ఎండి ఆసిఫ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు

## నిత్యం ప్రజలసేవలో రాయల్ యూత్ చౌటుప్పల్



**చౌటుప్పల్, ( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్ననగర్ కి చెందిన ఎస్ డి షబ్బీర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని చౌటుప్పల్ బంగారిగడ్డలోని రాయల్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూ. ఆర్థిక సహాయం సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాయల్ యూత్ అధ్యక్షులు మహ్మద్ యునుస్ మాట్లాడుతూ..పేద మైనార్టీ వర్గానికి చెందిన ఎస్ డి షబ్బీర్ ఆటో నడుపుతూ జీవనం కోనసాగిస్తూనట్లు తెలిపారు.అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కారణంగా అతని అండనిలిచినందుకు రాయల్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో పేదవాళ్ళకి ఇలాంటి ఇబ్బంది ఉన్న మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సమీరుద్దీన్, మహ్మద్ ఇమ్రాన్, సయ్యద్ అమీరుద్దీన్, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ హాషమ్ ఖురేషి,మహ్మద్ ఫర్దిన్,మహ్మద్ జానీ,మహ్మద్ అక్బర్, మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన



**వనస్థలిపురం, ప్రభాత సూర్య :** బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.కే.డి నగర్ లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పనుల ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నాం. ఇందులో భాగంగా ముందు జాగ్రత్త చర్యగా డ్రైనేజ్ పైపులను డంపింగ్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. కాలనీలో పురోగమిస్తున్న అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మానవత్వం చాటిన బీఆర్ఎస్ నేత యాదగిరి గౌడ్

ఆర్థిక సహాయం అందజేత



**నల్గొండ బ్యూరో, ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలం, ఇందుర్తి మేటి చందాపూర్ గ్రామానికి చెందిన ఊరుపక్క మల్లయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లయ్య పరిస్థితిని తెలుసుకున్న బీఆర్ఎస్ నేత అయితగోని యాదగిరి గౌడ్ సోమవారం ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వనం యాదగిరి, అయితగోని రఘు, అయితగోని గణేష్ తదితరులు పాల్గొన్నారు. సహాయానికి ముందుకు వచ్చిన నేతలకు మల్లయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు నాయకులు ముందుకు రావడం హర్షణీయమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**ప్రభాత సూర్య మర్రిగూడ** ఈరోజు దామర భీమనపల్లి గ్రామంలో మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారం మంజూరు అయినటువంటి ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్ మల్రెడ్డి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడ్డటి నరసింహ మునగాల జగల్ సిలువేరు నరేష్ మల్లి రెడ్డి వెంకట్ రెడ్డి రమేష్ సయ్యద్ ఫక్రుద్దీన్ మేడిపల్లి బుచ్చయ్య దోమల జంగమ్మ పంతంగి మమత కొబ్బరి కొట్టి ముగ్గు పోసి ప్రారంభం చేయడం జరిగింది

## మర్రిగూడ ఆస్పత్రి లో ఇది పరిస్థితి

**ప్రభాత సూర్య మర్రిగూడ :** మర్రిగూడ మండలంలో 30 పడకల ఆసుపత్రి పేరుకే పెద్ద ఆసుపత్రి గా ఉంది కరెంట్ పోతే కనీసం జనరేటర్ సదుపాయం లేకపోవడంతో డాక్టర్లు రోగులు తమ సెల్ ఫోన్ లైట్ వేసుకొని కాలం గడపవలసిన పరిస్థితి ఎదురయింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలని రోగులు కోరుతున్నారు

## మర్రిగూడ మండలంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**ప్రభాత సూర్య మర్రిగూడ :** మర్రిగూడ మండలంలో బిజెపి కార్యాలయం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బిజెపి కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేంద్రనయాకే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి వ్యాసా అమరేందర్ రెడ్డి రెడ్డిఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ గోపాల్ ప్రదీప్ రెడ్డి చాపల వెంకన్న పాల్గొన్నారు

## మర్రిగూడ. మారకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



**ప్రభాత సూర్య మర్రిగూడ :** మర్రిగూడ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు మర్రిగూడ మండల ఎస్సై మునగల కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాలు విద్యార్థులకు తెలియజేశారు అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య ఎంఈఓ శ్రీనివాస్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ బాలరాజు కానిస్టేబుల్ సత్యనారాయణ శిరీష గీత పాల్గొన్నారు

# సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది

### రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ అధికారికీ లేదు

### ఆర్టీఐ చట్టం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ముచ్చర్ల మల్లేష్ గౌడ్

**తుర్కయంజాల్, జూన్ 23, ప్రభాత సూర్య:** రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ అధికారికీ లేదని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ముచ్చర్ల మల్లేష్ గౌడ్ అన్నారు. సమాచార హక్కు చట్ట సాధన కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సమాచారం కొరవడిందని ఆరోపించారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయం లోపు సమాచార అందించకపోతే అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. ఇక్కడ స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవచ్చని సూచించారు. కమిషనర్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ అధికారికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ కూఫాయత్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.దిలీప్ దిలీప్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు, 33 జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం( సూర్య ప్రతినిధి ) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిగ్రీ పాసైన అభ్యర్థులకు సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ మెయిన్స్) పరీక్ష 2026 కోసం జూలై 12 న నిర్వహించే ఆన్ లైన్ స్క్రినింగ్ టెస్ట్ ద్వారా ఉచిత శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలియజేశారు. కోచింగ్ తరగతులు జూలై 25 నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ 30 వరకు టీజీబీసిఇఎస్డీటీసీ (టిజి బిసి స్టడీ సర్కిల్) లక్ష్మీనగర్ కాలనీ సైదాబాద్ హైదరాబాద్ 500059 లో నిర్వహించబడుతుంది. 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. వీరిలో 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను జూలై 12న నిర్వహించే ఆన్ లైన్ స్కీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది.మరో 50 మంది అభ్యర్థులను గతంలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. వీరు సంబంధిత పత్రాలతో నేరుగా టీజీబీఇఎస్డిటిసి (టీజీ బీసీ స్టడీ సర్కిల్) రోడ్ నంబర్ 8 లక్ష్మీనగర్ కాలనీ సైదాబాద్ హైదరాబాద్-500059లో జూన్ 16 నుంచి జూలై 8 లోగా దరఖాస్తు సమర్పించిన వారిని ఎంపిక చేయబడుతుంది. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ బోర్డింగ్ రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000 సైఫండ్ రూ.5000 బుక్ ఫండ్ ఒక్కసారి మాత్రమే అందించబడుతుంది. గ్రంథాలయ సదుపాయం కల్పించడం జరుగుతుంది.100 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి జూన్ 16 నుంచి జూలై 8 డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. టీజీబీసీ స్టడీ సర్కిల్ సీజీజీ జీవోవీ ఇన్ లో అప్ లోడ్ చేయాలి. ఇతర వివరాలకు 9573859598,9441931359 నంబరును లేదా టిజిబిసి స్టడీ సర్కిల్ ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ ఖమ్మంలోని బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలతను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు.




# పదవ తరగతి అర్హతతో డ్రోన్ శిక్షణ

### -గ్రామీణ ప్రాంత యువతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

### -మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ప్రస్తుత సమాజంలో డ్రోన్ శిక్షణకు ఉన్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని స్థానిక మహిళల కోరిక మేరకు పదవ తరగతి అర్హతతోనే డ్రోన్ శిక్షణ ను మహిళా ప్రాంగణంలో ఇస్తున్నామని జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియ చేసినారు. రాబోయే పంట కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పొలంలో విత్తనాలు వేయుటకు పురుగుమందులు పిచికారి చేయుటకు నేటి ఆధునిక సమాజంలో డ్రోన్ పరికరాలను విరివిగా వినూత్నంగా ఉపయోగిస్తున్న సంగతి మనందరికీ విధితమే కావున పదో తరగతి చదువుకున్న మహిళలు ఇట్టి డ్రోన్ శిక్షణకు ను ఉపయోగించుకొని రాబోయే కాలంలో వ్యవసాయ ఉద్యానవన తదితర శాఖలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశాలు విరివిగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు.గ్రామీణ / పట్టణ ప్రాంత డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు ఇట్టి శిక్షణను తీసుకుంటే వారికి శిక్షణ ను అందించి డ్రోన్ పరికరాన్ని కూడా సబ్సిడీలో అందిస్తామని తెలియజేశారు. కావున ఆసక్తి ఉన్న పదవ తరగతి పూర్తి చేసిన మహిళలందరూ స్థానిక మహిళా ప్రాంగణం టేకులపల్లి నందు జూన్ 24 నుండి జూన్ 28 వరకు తమ దరఖాస్తులు అందించాలని తెలియజేసినారు. ఏమైనా సందేహాలు ఉంటే 7660022512 నెంబర్ లో సంప్రదించాలని కోరినారు.



## మంత్రి పొంగులేటి ఇలాక పాలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ధర్నా

### -తిరుమలయపాలెం మండలంలో ఇళ్ల కోసం రోడ్డెక్కిన పేదలు


**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి సొంత నియోజకవర్గం పాలేరులో ఇందిరమ్మ ఇల్లు అర్హులకి దక్కలేదని ఆందోళనలో జరుగుతున్నాయి. కూసుమంచి నేలకొండపల్లి మండలంలో పలు గ్రామాలలో అనరు కేటాయించారని ఆందోళనలు నిర్వహించగా నిన్న తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో అనర్హులకి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని ఇల్లా ఎంపికలో ఇందిరమ్మ కమిటీలను పూర్తిగా రద్దు చేయాలని చేయాలని ఖమ్మం -వరంగల్ హైవేపై బాయతలో ధర్నా నిర్వహించారు.



# దౌల్తాబాద్ లో అంగరంగ వైభవంగా ఐలమ్మ విగ్రహా భూమిపూజ కార్యక్రమం

## ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక






**దౌల్తాబాద్, ( ప్రభాత సూర్య)** భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై పోరాడిన ధీశాలి భారత దేశ చరిత్రలోనే ఒక గుర్తింపు పొందిన వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహా భూమిపూజ కార్యాక్రమం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం దౌల్తాబాద్ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య , జిల్లా ఉపాధ్యక్షులు మీదిగేరి వెంకటప్ప అధ్వర్యంలో రజక కులస్తులంత ర్యాలీగా బయలుదేరి మినీ ట్యాంక్ బండ్ పార్క్ లో చాకలి ఐలమ్మ విగ్రహా భూమిపూజ మాజీ సర్పంచ్ మరిది వెంకటేష్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా ఉపాధ్యక్షులు మీదిగేరి వెంకటప్ప,గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, మహిపాల్ భూమి పూజ చేయడం జరిగింది. తదనంతరం సభలో వక్తలు



మాట్లాడుతూ సెప్టెంబర్ 26న విగ్రహ ప్రతిష్టాపన చేయాలని అన్నారు. కోడంగల్ నియోజకవర్గంలోనే మొదటి విగ్రహం దౌల్తాబాద్ కావడం విశేషమని విగ్రహా ఆవిష్కరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా కృషి చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ వార్డు మెంబర్ పద్మమ్మ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సాయిలు, హరి నారాయణ,చెల్లపల్లి శ్రీనివాస్,దౌల్తాబాద్ సీనియర్ నాయకులు బీమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు బాలప్ప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు వెంకటేష్,కోడంగల్ మండల కన్వీనర్ మోహన్,కోడంగల్ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,సాయమ్మ, గడ్డమీది కృష్ణ,అంజప్ప, ప్రవీణ్,సాయప్ప వెంకటప్ప ,చంద్రమ్మ, నర్సింగమ్మ, మల్కమ్మ,బుజ్జమ్మ, శ్రీనివాస్, సాయి,కిష్టప్ప, నరేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఇల్లు కూలిపోయే... కొత్త ఇల్లు రాకపాయె...

**సొంత ఊర్లో ఇల్లు లేక.. పుట్టెడు దుఃఖంలో నిరుపేదలు.. ఊర్లో కిరాయికి ఇల్లు దొరక్కపాయే..**

**పట్టణాలలో కాపురం ఉంటే ఇందిరమ్మ ఇల్లు ఉట్టిమాటేనా ...పేదోడి సొంతింటి కల..కలగానే మిలిగిపోయిన వ్యధ.**

**నిజమైన అర్హులకు అందని ద్రాక్షగా ఇందిరమ్మ ఇండ్లు...**






**సూర్య ప్రతినిధి(నల్లగొండ):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో, నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని జిల్లాలోని, మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు, మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామంలోని కాంగ్రెస్ లీడర్లు, తమకు తీవ్రమైన అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా అడుగుల రాములు, బత్తుల రాము మాట్లాడుతూ, గత పది సంవత్సరాల నుండి గ్రామంలో ఉండడానికి ఇల్లు లేక, గ్రామంలో కిరాయి ఇండ్లు దొరకక, ఇతర గ్రామాలలో కిరాయి ఇండ్లలో ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని, ఇండ్లు లేని వారికి మొదటి అవకాశం ఇవ్వాలి, కానీ గ్రామంలో నాయకులు కక్షపూరితంగా వ్యవహరించి, తమకు తీవ్ర అన్యాయం చేశారని వారు ఆరోపించారు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాల క్రితం ఇల్లు కూలిపోయిందని గ్రామంలో కిరాయికి ఉన్నానని, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న తమకు ఇల్లు కేటాయించకపోవడంపై, బత్తుల రాము తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు ఇల్లు తప్పకుండా వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నామని, కానీ గ్రామంలో కొంతమంది స్వార్థపూరితంగా తమకు ఇల్లు రాకుండా అడ్డుకోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు మొదటి అవకాశం ఇవ్వాలని చెప్పినా, గ్రామస్థాయి నాయకులు నిజమైన అర్హులను పక్కకు పెట్టి, తమకు నచ్చిన వాళ్లకు ఇండ్లు రాశారని, నిజమైన లబ్ధిదారులైన అయితపాక పద్మ, కలకొండ సుజాతలతో పాటు గ్రామంలో అర్హులను గుర్తించి ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాని బాధితులు కోరారు.

# గొర్రెలతో గాంధీభవన్‌లో నిరసన

**హైదరాబాద్ :** తెలంగాణలోని గాంధీ భవన్ మరోసారి వినూత్న నిరసనకు వేదిక అయింది. యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని చెబుతూ ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఆందోళన బాటపట్టారు. గొర్రెలు, మేకలను గాంధీ భవన్ ఎదుట మేపుతూ తమ డిమాండ్లు పరిష్కరించాలని నినదించారు?. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని యాదవ సంఘాలు నినదించాయి. మంత్రిపదవి ఇవ్వలేదని ఆక్షేపించాయి. గొర్రెలు, మేకలకు మందులు కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఏడాదిన్నర దాటిందని ఇంకా న్యాయం చేయలేదని వాపోయారు. మొన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా తగిన న్యాయం చేయలేదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కనీసం తమ సామాజిక వర్గాల ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలైనా సరిగా అందజేయాలని డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో నిరసన తెలిపిన నేతలను పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ అరెస్టు చేసే క్రమంలో పోలీసులు ప్రవర్తించిన తీరుపై నేతలు మండిపడ్డారు. తమతోపాటు మూగజీవాలను కూడా ఇబ్బిపడేశారని ఆక్షేపించారు. తమతో తీసుకొచ్చిన గొర్రెలను, మేకలను డీసీఎంలోకి విసిరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని జీవాలకు గాయాలు చేశారని ఆరోపించారు. యాదవ సామాజిక వర్గం తమ డిమాండ్‌లను మీడియాకు అందజేశారు. అవేంటంటే... మంత్రివర్గంలో యాదవ, కురుమలకు స్థానం కల్పించాలి. జనాభా ప్రకారం రాష్ట్ర, జిల్లా పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి. వెంటనే వాటిని భర్తీ చేయాలి. ప్రభుత్వ కార్పొరేషన్,



నామినేటికి పదవుల్లో కూడా తగిన అవకాశాలు కల్పించాలి. 10వేల కోట్లతో యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. గొర్రెలు, మేకలకు వచ్చే వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వాలి. నట్టల మందులను తక్షం విడుదల చేయాలి.తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల రెగ్యులేటరీ మార్కెట్ తక్షణమే ఏర్పాటు చేయాలి. 50 సంవత్సరాలుపైబడిన గొర్రెల కాపరులకు 6,000 రూపాయల పింఛన్ అందించాలి. కాపరులకు ఇచ్చే పరిహారం 10 లక్షలకు పెంచాలి. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వంద కోట్ల ఎన్సీడీసీ రుణాలు వెంటనే మాఫీ చేయాలి. తెలంగాణాలో ఉన్న ప్రతి గొర్రె, మేకకు ఇన్సూరెన్స్ అందివ్వాలి. ప్రతి నియోజకవర్గంలో గొర్రెల, మేకల మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలి. జిల్లాకో మీట్ ప్రాసెసింగ్ యూనిటీ నిర్మించాలని డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో జరిగిన నిరసనలపై మాజీ మంత్రి హరీష్‌రావు స్పందించారు. సెటైర్లతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. “సన్నాలకు బోనస్ బంద్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, బిఆర్ఎస్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్, ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్” అని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేపట్టిన పథకాలను రద్దు చేసి తాము ఇచ్చిన హామీలను కూడా గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఠఆత్మశుద్ధిలేని యాచార మదియేల భాండశుద్ధి లేని పాకమేల? అన్నట్లుంది కాంగ్రెస్ పరిస్థితి. బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన పథకాలను అటకెక్కించారు, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు గాలికి వదిలేశారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవు. ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ బ్రాండ్ అంబాసిడర్. అని విమర్శలు చేశారు. పాలన అంటే ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు తీర్చుకోవడం కాదన్నారు హరీష్‌రావు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో ఊదరగొట్టారు ఇప్పుడు ఏమైందని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. గొర్రెల పంపిణీ దేవుడెరుగు, కట్టిన డిడి పైసలు కూడా వాపస్ ఇవ్వలేని దుస్థితి మీదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమలు గాంధీ భవన్‌లో నిరసన తెలియచేశారని సెటైర్లు వేశారు. రేవంత్ మోసాన్ని గుర్తించి, అన్ని వర్గాల ప్రజలు ఏకమై గాంధీ భవన్‌కు పోటెత్తకముందే కళ్ళు తెరువాలని సూచించారు హరీష్. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకుంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

## అతి సార వ్యాధిపై అవగాహన కార్యక్రమం

సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు అతిసారా వ్యాధి మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో డాక్టర్ ముకేశ్ మాట్లాడారు .స్టాప్ డయేరియా జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో అతిసారా వ్యాధి ద్వారా సంక్రమించే మరణాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ఇది నీళ్ల ద్వారా సంక్రమించే వ్యాధి అని అపరిశుభ్ర పరిసరాలు కలుషితమైన నీటి వల్ల వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు ఎక్కువగా నీరు లవణాలను కోల్పోయిన వాళ్లను డిహైడ్రేషన్ అంటామని దీనివలన ఎలక్ట్రోలైట్స్ డిస్టర్బ్ అవుతాయని తెలిపారు.తిరిగి నీటిని లవణాలను ఓఆర్ఎస్ ద్వారా భర్తీ చేసి నివారించవచ్చని తెలిపారు. 24 గంటల్లో మూడు నాలుగు సార్లు నీళ్ల విరేచనాలు అవుతుంటే అతి సారావ్యాధిగా అనుమానించవచ్చు అని తెలిపారు.14 రోజులు అంతకన్నా ఎక్కువ రోజులు విరోచనాలు అవుతుంటే డిహైడ్రేషన్ మరియు పోషకాహార లోపము వల్ల అపాయం అని తెలిపారు.ఐదు సంవత్సరాల్లో పిల్లలు అతిసారం సాధారణమని తెలిపారు.సాధారణంగా నీళ్ల విరోచనాలు మూడు నాలుగు రోజులలో తగ్గుతుంది అని తగ్గకపోతే వైద్యుని సంప్రదించాలని తెలిపారు.తదనంతరము డాక్టర్ ఆంజనేయులు నాయక్ మరియు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు.ఈ ఉధృత అతి సారా వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అతి సారా వ్యాధి అనుమానిత కేసులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింకుమాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు.మరియు అతి సారా వ్యాధి నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకుఅవగాహన కల్పిస్తారని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటించడము చేతుల పరిశుభ్రత పాటించడము ముఖ్యమని తెలిపారు.చిన్నపిల్లలకు రోటా వైరస్ వ్యాక్సిన్ ఇప్పించడం ద్వారా అతిసారా వ్యాధి నుండి రక్షణ పొందొచ్చని తెలిపారు.నోరు ఎండిపోవడం కళ్ళు గుంతలు పడి పీక్కు పోవడం చర్మంపొడారిపోవడం శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వ్యాధి లక్షణాలని తెలిపారు.సురక్షితమైన నీటిని అంటే కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే త్రాగాలని నీటి వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక నగ్న వీడియోలు షేర్ చేసిన మైనర్ బాలుడు

**అదిలాబాద్ :** అదిలాబాద్ లో దారుణం జరిగింది. ఒక మైనర్ బాలుడు మరో మైనర్ బాలిక న్యూడ్ వీడియోలు రికార్డు చేసి స్నేహితులకు షేర్ చేసాడు. స్నేహం పేరుతో మాయ మాటలు చెప్పి, బాలికను బెదిరించి నగ్నంగా వీడియోలు రికార్డు చేసి ఇతరులకు పంపాడు. అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన బాలుడు సామాజిక మాధ్యమం ద్వారా ఒక బాలిక కు దగ్గరయ్యాడు. తనకు నగ్నంగా వీడియో కాల్ చేయాలని, లేకపోతే చాట్ మొత్తం ఆమె తల్లిదండ్రులకు చూపిస్తానని బాలికను బెదిరించాడు. దీంతో భయపడిన బాలిక నగ్నంగా వీడియో కాల్ చేయగా, వీడియో కాల్ రికార్డు చేసి తన స్నేహితులకు పంపాడు. గత కొంత కాలంగా శారీరికంగా, మానసికంగా వేధించడంతో బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు, పోలీసులు ఇద్దరు మైనర్లు, వంశీకృష్ణ, పవర్ తరుణ్, గుండల్వార్ వరుణ్, కారడ్ సుధీర్, మురుకుటే విఠల్, సాబ్లె బాలవంత్ సింగ్ అనే 8 మందిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందోళన

**ఖమ్మం :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రాస్తారోకో చకు దిగారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం..దొంగల రాజ్యం దోపిడి రాజ్యం.. అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరుగుతున్నాయని, ఇంతకముందు ఇల్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఆగ్రహంతో ఖమ్మం-వరంగల్ రహదారిపై లబ్ధిదారులు బైటాయించారు. ధర్నా అనంతరం ఎండిఓ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వట్లేదని, బోగస్ కమిటీలు రద్దు చేయాలని ఎండిఓను నిలదీసారు.

## శత్రువులతో కలిసి కూల్ డ్రింక్ తాగుతావా అంటూ.. భార్యను వేధించిన భర్త.

**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన, వివాహ బంధాల్లో పెరుగుతున్న వేధింపులు.. వాటి దుష్పరిణామాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. పెళ్లైన కేవలం రెండు నెలల్లోనే.. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన ఒక యువతి... భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. కేపీహెచ్‌బీ ఎస్సై లింగం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, సాలె బంజరకు చెందిన మాలోతు శ్రీను, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె 19 ఏళ్ల పూజిత. ఆమెకు ఏప్రిల్ 16న, ఇంటి సమీపంలో నివసించే జాటోతు శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో ఉన్న ఒక ప్రసిద్ధ జ్యువెలరీ షోరూంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ, టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలో నివాసం ఉంటున్నాడు.పూజిత జీవితంలో వివాదం చోటు చేసుకోవడానికి ఒక చిన్న వీడియో క్లిప్పింగ్ కారణమైంది. పెళ్లైన కొద్ది రోజుల తర్వాత, ఆమె పుట్టింట్లో ఉన్న సమయంలో, బంధువులతో కలిసి కూల్‌డ్రింక్ తాగింది. ఈ దృశ్యాన్ని శ్రీనివాస్ సోదరుడు, అతని అల్లుడు వీడియో తీసి, వాట్సాప్ ద్వారా శ్రీనివాస్‌కు పంపారు. ఈ వీడియోను చూసిన శ్రీనివాస్, తమ కుటుంబానికి పడని(శత్రువులు)వ్యక్తులతో పూజిత కూల్‌డ్రింక్ తాగడమేంటని ఆమెను వేధించడం ప్రారంభించాడు. వివాహం తర్వాత నూతన వధువుకు సరైన స్వేచ్ఛ, గౌరవం దక్కకపోవడాన్ని ఇది స్పష్టం చేస్తుంది. ఈ చిన్నపాటి అంశాన్ని అడ్డం పెట్టుకుని, శ్రీనివాస్ పూజితను నిరంతరం శారీరకంగా, మానసికంగా హింసించినట్లు తెలుస్తోంది.వేధింపులు రోజురోజుకూ తీవ్రమవడంతో.. పూజిత తీవ్ర మనస్థాపానికి, ఒత్తిడికి గురైంది. భర్త, అతని కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న నిరంతర నిందలు, హింసను తట్టుకోలేక ఆమె విలవిల్లాడిపోయింది.శనివారం రాత్రి శ్రీనివాస్ ఇంటికి తిరిగి వచ్చేసరికి, పూజిత ఇంట్లో ఉరివేసుకొని కనిపించింది. ఈ దృశ్యం చూసి షాక్‌కు గురైన శ్రీనివాస్, ఆమెను కిందికి దించి, వెంటనే తన కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించాడు.పూజిత మృతి వార్త తెలిసిన వెంటనే, ఆమె తల్లిదండ్రులు మాలోతు శ్రీను, నాగమణి, ఇతర కుటుంబ సభ్యులు సుమారు 20 మంది హుటాహుటిన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన తమ ఏకైక మనుమరాలు ఇక లేదని తెలిసి పూజిత నానమ్మ గుండెలవిసేలా రోదించడం అక్కడి వాతావరణాన్ని విషాదమయం చేసింది.పూజిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేపీహెచ్‌బీ పోలీసులు వెంటనే స్పందించారు. శ్రీనివాస్‌తో పాటు, అతని కుటుంబ సభ్యులు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో న్యాయం జరగాలని పూజిత కుటుంబ సభ్యులు, పలు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వైవాహిక బంధాల్లో గృహ హింస, వేధింపులను అరికట్టడానికి సామాజిక అవగాహన, కఠిన చట్టాల అమలు ఎంత అవసరమో ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రభుత్వ, సామాజిక, కుటుంబ స్థాయిలలో సమిష్టి కృషి అవసరం.

## నీళ్ల కోసం ఖాళీ బిందెలతో భారీగా నిరసన

**15 వార్డు కాలనీవాసులు రోడ్డు మీద నిరసన**

**గ్రామ సర్పంచ్ రెండు రోజుల్లో పరిష్కరిస్తాం**

**కౌతాళం :** గత 12. 14 రోజుల నుంచి నీళ్ళు లేక విలవిల లాడిపోతున్నామని ఎన్నోసార్లు సచివాలయం కెళ్ళి ఫిర్యాదు చేశామని అయినా అప్పటికి మాత్రమే చేస్తాం చూస్తాం అన్నారు తప్ప గత 14 రోజుల నుంచి నీళ్లు అందించలేకపోయారని అందుకే బిస్మిల్లా సర్కిల్లో ఖాళీ బిందెలతో కుర్చీలు కూర్చుని నిరసన తెలుపుతున్నామని 15 వార్డు కాలనీవాసులు వారి ఆవేదన తెలిపారు. వారు మాట్లాడుతూ 10 12 రోజుల నుంచి నీళు లేక వచ్చిన కొన్ని నీళ్లకే పరిమితం అవుతుందని ఆ నీళ్లు తాగలేక కడుక్కోలేకపోతున్నామని నీళ్లు ఫిల్టర్ లేక వస్తున్నాయని అందులో పురుగులు , బురద నీళు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఎన్నోసార్లు విన్నవించుకున్నామని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ మహిళలు తమ గోడును వెళ్ళబుచ్చారు.



## మహేశ్‌బాబుతో కలిసి పనిచేసినప్పుడు గిల్టీగా ఫీలయ్యా..

అతడు, సైనికుడు సినిమాల్లో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తో జోడీ కట్టింది హీరోయిన్ త్రిష నిజానికి ఈ బ్యూటీకి మహేశ్ సినీ ఇండస్ట్రీలోకి రాకముందే తెలుసు. వీరిద్దరూ చెన్నైలోనే కాలేజీ విద్య పూర్తి చేశారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా మహేశ్, త్రిష మధ్య పరిచయం ఏర్పడింది. కానీ యాక్టర్స్ అవుతామని అస్సలు అనుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. అదే ఇంటర్వ్యూలో మహేశ్ గురించి మరిన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

షూటింగ్ అయిపోగానే..

త్రిష మాట్లాడుతూ.. మహేశ్ అద్భుతమైన నటుడు. నాకు ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. పెద్ద స్టార్ అయినప్పటికీ తోటి నటులను ఎంతో గౌరవిస్తారు. చాలామందికి అది చేతకాదు. తను చాలా ప్రొఫెషనల్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు. నాకేమో.. షూటింగ్ అయిపోగానే అలసటతో త్వరగా ఇంటికి వెళ్లిపోదామనిపిస్తుంది. కానీ వేకువజామునే సెట్‌కు వచ్చిన మహేశ్ మాత్రం రాత్రి 10.30 గంటలవరకు అక్కడే ఉంటాడు. అలా ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు గిల్టీగా ఫీలయ్యాను.

ఎప్పుడూ మానిటర్ దగ్గరే..


తను వానిటీ వ్యాన్‌కు వెళ్లగా నేనెప్పుడూ చూడలే దు. తన సీన్ షూట్ లేనప్పుడు కూడా.. మానిటర్ దగ్గరే కూర్చునేవారు అని చెప్పుకొచ్చిం ది. త్రిష చివరగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. మహేశ్‌బాబు సినిమా చేస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.



## ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేసిన కథతో హిట్టుకొట్టిన యంగ్ హీరో..

2013లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది ఓ సినిమా. చిన్న చిత్రంగా అడియన్స్ ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. అంతేకాదు.. తక్కువ సమయంలోనే ఆ మూవీ ప్రేక్షకుల హృదయాలను దొచుకుంది. అయితే ఆ చిత్రాన్ని ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేశారు. చివరకు ఓ యంగ్ హీరో ఆ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. కట్ చేస్తే ఆ మూవీ ఏకంగా 55 అవార్డులు గెలుచుకుంది. అందులో అతడి అద్భుతమైన నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా.. ? అదే భాగ్ మిల్కా భాగ్.. బాలీవుడ్ ఇండస్ట్రీలో సెన్సేషన్ అయిన మూవీ. రాకేష్ ఓం ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రన్నర్ మిల్కా సింగ్ జీవితం ఆధారంగా రూపొందించారు. ఇందులో ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే ఈ సినిమాను ఫర్హాన్ అక్తర్ కంటే ముందు బీటౌన్ ఇండస్ట్రీలో పాపులర్ అయిన అమిర్ ఖాన్, హృతిక్ రోషన్, రణవీర్ సింగ్ లకు వినిపించారు. కానీ ఈ ముగ్గురు బయోపిక్ సినిమాను చేసేందుకు ముందుకు రాలేదట. ఈ విషయాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తన ఆత్మకథ 'ది స్ట్రేంజర్ ఇన్ ది మిర్రర్'లో రాసుకొచ్చారు. 'నేను ఈ కథను హృతిక్ రోషన్‌కి చెప్పాను. కానీ అప్పటికే అతడి చేతిలో క్రిష్ సినిమాలు ఒప్పుకోవడం వల్ల ఈ సినిమాకు నో చెప్పారు. ఆ తర్వాత నాతో కలిసి రంగ్ దే బసంతి సినిమా చేసిన అమిర్ ఖాన్ సైతం ఈ మూవీని రిజెక్ట్ చేశారు. అప్పుడు ఈ సినిమాకు రణవీర్ సింగ్ సరిపోతాడని అనుకున్నాను. కానీ అతడు కూడా ఈ సినిమాను వదిలేశాడు. కేవలం 15 నిమిషాలు కథ విన్న ఫర్హాన్ అక్తర్ మాత్రం వెంటనే ఒప్పుకున్నాడు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమాను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.168 కోట్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ సినిమాకు ఉత్తమ కొరియోగ్రఫీకి రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. అలాగే . ఫర్హాన్ అక్తర్ ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నారు. నివేదికల ప్రకారం ఈ సినిమా మొత్తం 55 అవార్డులు గెలుచుకుందట. ప్రస్తుతం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది.

## కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా..!



కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనాపాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది. తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్దమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.

## బాక్సాఫీస్ వద్ద కుబేర.. వీకెండ్‌లో ఎన్ని కోట్లు వచ్చాయంటే?

ధనుశ్, నాగార్జున కీలక పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం కుబేర. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. తొలిరోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. ఈ మూవీకి ప్రపంచవ్యాప్తందా మూడు రోజుల్లోనే రూ.87 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ వసూళ్లతో ఈ వీకెండ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా తొమ్మిదో స్థానంలో నిలిచింది. హాలీవుడ్ హీరో డకోటా జాన్సన్ నటించిన మెటీరియలిస్ట్స్ మూవీని అధిగమించింది. ఇండియా వ్యాప్తంగా చూస్తే మూడు రోజుల్లో కుబేర మూవీ రూ.48.60 కోట్ల నికర వసూళ్లను సాధించింది. దేశవ్యాప్తంగా రూ. 57 గ్రాస్ కోట్ల వసూళ్లు రాబట్టింది. ఓవర్‌సీస్‌లో రూ.23 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఓవరాల్‌గా రూ.80 కోట్లకు పైగా కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే నాగ చైతన్య చిత్రం తండేల్ రూ.88.25 కోట్ల వసూళ్లను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ప్రధాన పాత్ర పోషించారు. మరోవైపు అదే రోజు విడుదలైన ఆమిర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమా రూ.88 కోట్ల కలెక్షన్స్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలపరంగా చూస్తే హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్, 28 ఇయర్స్ లేటర్, ఎలియో వంటి చిత్రాలు ఈ జాబితాలో ముందంజలో ఉన్నాయి. బాలేరినా మూవీ సితారే జమీన్ పర్‌కు కాస్తా దగ్గరగా ఉంది.



## నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయనకు మాత్రమే: చిరంజీవి

శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం కుబేర. ఈ మూవీకి విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ వస్తోంది. ధనుశ్ కీలక పాత్ర పోషించిన ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా నటించారు. ఈ సినిమా సక్సెస్ కావడంతో మేకర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాగార్జున ఎవరి కాళ్లకు దండ పెట్టడు.. ఒక్క ఆయనకు తప్పా.. అని అన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ..'నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయన మీ నాన్నగారి( సునీల్ నారంగ్ తండ్రి నారాయణ్‌దాస్ నారంగ్) కాళ్లకు తప్పా. నాకు ఆయన అంతే ఇష్టం. ఆయన గౌరవాన్ని నిలబెడుతూ మీరిద్దరు కూడా వెళ్లడం చాలా గర్వంగా ఉంది. అంతేకాకుండా థర్డ్ జనరేషన్ జాన్వీ కూడా అదే బాటలో వెళ్తోంది. మళ్లీ మాతో సినిమా చేయొచ్చు కదా అని సునీల్ నారంగ్ నాతో అన్నారు. మా నాన్నగారు మీ సినిమాలు చేసి బాగా డబ్బులు సంపాదించాం. కానీ ఆ తర్వాత అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ పెట్టిన తర్వాత మీకు సినిమాలు రాకుండా పోయాయి కదా (నవ్వుతూ). ఇక మీ మూడో తరం నిర్మాత జాన్వీకి ఆల్ ది బెస్ట్. ఇక జాన్వీతో కూడా సినిమా చేస్తే మూడు జనరేషన్స్‌తో చేసినట్లవుతుందని' చిరంజీవి అన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.